## కొత్త రికార్డు పతనానికి భారత రూపాయి

భారత కరెన్సీ రూపాయి రోజురోజు కు ఒత్తిడిని ఎదుర్కుంటోంది. గురువారం మరింత పతనం కావడంతో చరిత్రలోనే కనిష్టానికి చేరింది. బడా కార్పొరేట్ కంపెనీలు ఎక్కువగా డాలర్లను కొనుగోలు చేయడం, అమెరికాతో వాణిజ్య ఒప్పందం వైపు స్పష్టమైన పురోగతి లేకపోవడం వంటి కారణాలతో గురువారం భారత రూపాయి రూ. 90.46కి క్షీణించింది. డిసెంబర్ 4 నాటి మునుపటి రికార్డు స్థాయి రూ. 90.42 కంటే ఇది మరింత పతనమైంది.

# ధర్మఘంటి

TELTEL/2012/47103

జాతీయ తెలుగు దినపత్రిక

## ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ ఏఎంసీకి ప్రీ-ఐపీవో జోష్

దేశీయ ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ సంస్థ ఐసీఐసీఐకి చెందిన అనుబంధ సంస్థ ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (ఏఎంసీ)లోకి పెట్టుబడులు పోటెత్తాయి. ప్రీ–ఐపీవో ఫండింగ్ రౌండ్‌లో భాగంగా 26 దేశ, విదేశీ మదుపరులు రూ.4,815 కోట్ల పెట్టుబడుల్ని పెట్టారు. దీంతో రూ.10,602 కోట్ల ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో)కు కంపెనీ సమాయత్తమవుతున్నది. శుక్రవారం మొదలయ్యే ఈ పబ్లిక్ ఇష్యూ.. ఈ నెల 16న ముగియనున్నది.

నల్లగొండ | సంపుటి : 12 | సంచిక : 256 | ఎడిటర్ : మేడే శాంతికుమార్ | ఆదివారం 14 డిసెంబర్ 2025 | పేజీలు : 8 | వెల : 1

**Circulated by:** Nalgonda, Hyderabad, Warangal, Ranga Reddy, Medak, Khammam, Adilabad, Nizamabad, Mahabub Nagar, Karimnagar

# తెలంగాణలో నేడు మలిదశ పంచాయతీ పోరు




- ఏర్పాట్లు కట్టుదిట్టం..
- రాష్ట్ర వ్యాప్తంగా 3,911 గ్రామాల్లో రెండోదశ పంచాయతీ ఎన్నికలు
- 13,128 సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉండగా..
- 29,903 వార్డులకు 78,158 వార్డు సభ్యులు బరిలో
- నేడు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్
- వెంటనే మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ జరిగి ఫలితాలు
- ఎన్నికల నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రిని పంపించినట్లు సమాచారం

**హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు ఎక్కడ చూసినా పంచాయతీ ఎన్నికల గురించే మాట్లాడుకుంటున్నారు. గెలుపు కోసం పార్టీ అభ్యర్థులు తమ ప్రయత్నాలు గట్టిగానే చేస్తున్నారు. ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా 3,911 గ్రామాల్లో రెండోదశ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. 13,128 సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉండగా.. 29,903 వార్డులకు 78,158 వార్డు సభ్యులు బరిలో నిలిచారు. నేడు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుంది. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ జరిగి ఫలితాలు రానున్నాయి. ఎన్నికల నిర్వహణ కోసం శనివారం సిబ్బందికి ఎన్నికల సామాగ్రిని పంపించినట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. తొలిదశ పోరులో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు మెజార్టీ స్థాయిలో గెలిచారు. ఆ తర్వాత స్థానంలో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులు గెలిచారు. రెండో విడత ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో ఉన్న అభ్యర్థులు గెలుపే - మిగతా3లో



పిల్లల పాలిట పాయిజన్ 2047గా

## మారిన రేవంత్ రెడ్డి

- పేద పిల్లల మీద ముఖ్యమంత్రి పగబట్టాడు
- రెండేండ్లలో 116 మంది పిల్లలను పొట్టన పెట్టుకున్నాడు
- ఇంతమంది విద్యార్థులు చనిపోతున్నా రేవంత్ రెడ్డికి కనీసం చీమకుట్టినట్లయినా లేదు
- విద్యాశాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ అట్టర్ ఫ్లాప్ అయ్యాడు

**హైదరాబాద్**

రేవంత్ రెడ్డి పిల్లల పాలిట 'పాయిజన్ 2047'గా మారాడని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. పేద పిల్లల మీద ముఖ్యమంత్రి పగబట్టాడు. రెండేండ్లలో 116 మంది పిల్లలను పొట్టన పెట్టుకున్నాడని చెప్పారు. ఇంతమంది విద్యార్థులు చనిపోతున్నా రేవంత్ రెడ్డికి కనీసం చీమకుట్టినట్లయినా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ రెండేండ్ల పాలనలో స్కూలు విద్యార్థులకు కనీసం - మిగతా3లో

# 2, 3 విడతల్లో ఏం చేద్దాం?



- పల్లెల్లో గెలుపు కోసం ప్రధానపార్టీల వ్యూహరచన
- రాబోయే ఎన్నికలకు ఈ గెలుపే కొండంత బలం
- అనుకూల, ప్రతికూల ఫలాలపై చర్చలు చేస్తున్న పార్టీలు

**హైదరాబాద్**

మొదటి విడత పల్లె పోరు ఫలితాలను మూడు ప్రధాన పార్టీలు విశ్లేషించుకున్నాయి. మెరుగైన ఫలితాలను అందుకోవడానికి నూతన వ్యూహాలకు మరింత పదునుపెడుతున్నాయి. ఈ నెల 11వ తేదీన జరిగిన మొదటి విడతలో సర్పంచి స్థానాలు కైవసం చేసుకున్న తీరును చూసి తమ మద్దతుదారులను గెలిపించుకోవడంపై ద ృష్టి పెడుతున్నారు. ఫలితాలను బేరీజు వేసుకుంటున్న కాంగ్రెస్ : అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు లభించిన స్థానాల పరంగా కొంతమేరకు మాత్రమే సంత ృప్తిగా ఉంది. ఎమ్మెల్యేలు, ఆ పార్టీ నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌లు తమ పార్టీలకు వచ్చిన మద్దతుకు అనుకూల, వ్యతిరేక ఫలాలను బేరీజు వేసుకుంటున్నారు. తొలి విడత ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీలకు చెందినవారి గెలుపునకు - మిగతా3లో



శివరాజ్ సింగ్ చౌహాన్‌కు

## పొంచి ఉన్న ముప్పు

- ఇంటెలిజెన్స్ హెచ్చరికలతో భద్రత పెంపు
- పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ నుంచి ముప్పు
- సమాచారాన్ని ఐఎస్ఐ సేకరిస్తున్నట్లు తాము గుర్తించామని పేర్కొంటూ మధ్యప్రదేశ్ డీజీపీకి కేంద్ర హోంశాఖ ఒక లేఖ



## అతడి మాటలు ఎవరూ నమ్మొద్దు

- జనవరి 6న డీకే శివకుమార్ సీఎం అవుతారన్న ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్
- సొంత ఎమ్మెల్యే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్
- ఇక్బాల్ పై చర్యలు తీసుకోవాలని వ్యాఖ్య
- పార్టీలో గ్రూపులు లేవని, తన తరపున ఎవరూ మాట్లాడవద్దని డీకే స్పష్టీకరణః
- నాయకత్వ మార్పుపై అధిషా'నం నిర్ణయానికే కట్టుబడి ఉంటానన్న సీఎం సిద్ధరామయ్య



# ఢిల్లీలో 'తీవ్ర'స్థాయికి వాయు కాలుష్యం

- 'గ్రాప్-3' నిబంధనలు అమలు..
- కాలుష్య కోరల్లో దేశ రాజధాని
- 400 దాటిన వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ)
- 'గ్రాప్' మూడో దశ ఆంక్షలను అమలు చేసిన ప్రభుత్వం
- ఇతర రాష్ట్రాల బీఎస్-4 డీజిల్ వాహనాలపై నిషేధం

## సంపాదకీయం

# భారత్ వద్దా.. విదేశాలే ముద్దా

భారతీయులకు విదేశాలపై మోజు పెరుగుతున్నది. చదువు కోసం, ఉపాధి కోసం, సమాజంలో గుర్తింపు కోసం అనేకమంది ఇతర దేశాల వైపు చూస్తున్నారు. పాశ్చాత్య దేశాల్లో ఉండటాన్ని ఓ హోదాలాగా భావిస్తున్నారు. పై కారణాల వల్లనే ఏటా లక్షల మంది భారత్‌ను వీడుతున్నారు. అయితే ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా గొప్పలు చెప్పుకొనే పాలకులు దేశంలోని యువతకు ఉపాధి చూపకపోవడమే భవిష్య భారతం తరలిపోవడానికి ప్రధాన కారణం.కొన్నేళ్లుగా లక్షల మంది భారతీయులు.. మన దేశ పౌరసత్వాన్ని వదిలేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే గత 5 ఏళ్లలో ఏకంగా 9 లక్షల మంది భారతీయులు.. తమ పౌరసత్వాన్ని వదులుకున్నారని కేంద్రం.. పార్లమెంటులో వెల్లడించింది. ఇక గత 14 ఏళ్లలో ఈ సంఖ్య 20 లక్షలు దాటినట్లు వెల్లడించింది. భారత పౌరసత్వాన్ని వదిలేసి.. విదేశీ పౌరసత్వాన్ని స్వీకరిస్తున్న వారి సంఖ్య ఇటీవలి కాలంలో పెరుగుతుండటం గమనార్హం.విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ రాజ్యసభకు వెల్లడించారు. గత 14 సంవత్సరాలలో ఈ సంఖ్య 20 లక్షలు దాటింది. ఇటీవల సంవత్సరాలలో విదేశీ పౌరసత్వాన్ని ఎంచుకునే భారతీయుల సంఖ్య స్థిరంగా పెరుగుతోంది. మరోవైపు, విదేశాంగ శాఖ విదేశీ ఉద్యోగాల కోసం నకిలీ ఆఫర్లకు ఆకర్షితులవుతున్న భారతీయ యువత గురించి ఆందోళన వ్యక్తం చేసింది. సోషల్ మీడియా ద్వారా మోసాలు జరుగుతున్నాయని, వాటిని నివారించడానికి ప్రభుత్వం ఇ-మైగ్రేట్ పోర్టల్‌లో నమోదు కాని ఏజెంట్ల వివరాలను పొందుపరుస్తోందని మంత్రి తెలిపారు.భారతీయ పౌరసత్వాన్ని వదులుకునే వారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ మేరకు కేంద్ర విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్.. గురువారం రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. భారత పౌరసత్వాన్ని వదిలేసుకున్న వారి గణాంకాలను పార్లమెంట్‌కు సమర్పించారు. గత 5 ఏళ్ల కాలంలో దాదాపు 9 లక్షల మంది భారతీయులు.. తమ పౌరసత్వాన్ని వదిలేసుకుని.. ఇతర దేశాల పౌరసత్వాలను తీసుకున్నట్లు కేంద్రమంత్రి కీర్తి వర్ధన్ సింగ్ వెల్లడించారు.కేంద్రం వెల్లడించిన గణాంకాల ప్రకారం.. 2011 నుంచి 2024 వరకు.. గత 14 సంవత్సరాల్లో 20 లక్షలకు పైగా భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకున్నారని తెలుస్తోంది. భారత పౌరసత్వాన్ని వదులుకునే వ్యక్తులకు సంబంధించి.. వార్షిక రికార్డులను కేంద్ర ప్రభుత్వం భద్రపరుస్తుందని కేంద్రమంత్రి కీర్తి వర్ధన్ సింగ్ తెలిపారు. 2011-2019 మధ్య కాలంలో 11,89,194 మంది భారత పౌరసత్వాన్ని వదులుకున్నారని పేర్కొన్నారు.ఇటీవలి సంవత్సరాల్లో వేరే దేశాలకు చెందిన పౌరసత్వాలను తీసుకుంటున్న భారతీయుల సంఖ్య నిలకడగా పెరుగుతూ వస్తోందని కేంద్రమంత్రి తెలిపారు. ఏటా ఈ పౌరసత్వాలు వదిలేసుకుంటున్న వారి సంఖ్య పెరుగుతున్నట్లు ఈ గణాంకాల్లో స్పష్టంగా తెలుస్తోంది. ఉదాహరణకు.. 2024లో 2,06,378 మంది.. 2022లో 2,25,620 మంది పౌరసత్వాన్ని వదులుకున్నారు.విదేశాల్లో ఉద్యోగాలు చేయాలనుకునే భారతీయ యువత నకిలీ గల్ఫ్ ఉద్యోగ ఆఫర్ల బారిన పడుతూ అక్రమ రవాణా నెట్‌వర్క్‌ల ద్వారా మోసపోతున్నారని విదేశాంగ శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఈ సందర్భంగా పార్లమెంటుకు తెలిపారు. సోషల్ మీడియాలో వైరల్ అయ్యే జాబ్ ఆఫర్లను నమ్మి చాలా మంది మోసాలకు గురి అవుతున్నారని కేంద్రమంత్రి పేర్కొన్నారు. ఇలాంటి మోసాలను నివారించడానికి.. కేంద్ర విదేశాంగ శాఖ సోషల్ మీడియా ద్వారా దేశ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కల్పిస్తోందని తెలిపారు.అదే సమయంలో రిజిస్టర్ కాని ఏజెంట్లపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ వెల్లడించారు. 2025 అక్టోబర్ నాటికి 3,505 నమోదు కాని ఏజెంట్ల వివరాలను.. ఈ-మైగ్రేట్ పోర్టల్‌లో పొందుపరిచినట్లు స్పష్టం చేశారు.భారతీయులు ఎక్కువగా విదేశాలకు ఎందుకు వెళ్తున్నారనే అంశంపై 'టైమ్స్ ఆఫ్ ఇండియా' 2023లో సర్వే చేసింది. ఆ సర్వే ప్రకారం.. విదేశాల్లో 8 గంటలే పని చేయాలన్న నిబంధనను కచ్చితంగా అమలుచేయడం, ఎక్కువ గంటలు పనిచేస్తే అందుకు నగదు చెల్లింపులు, తక్కువ ట్రాఫిక్, తక్కువ గాలి కాలుష్యం, అవినీతి తక్కువగా ఉండటం తదితర కారణాలను సర్వేలో పాల్గొన్నవారు చెప్పారు. అదే సమయంలో భారత్‌లో ప్రభుత్వాలు రాజకీయ నాయకుల నిర్ణయాలపై నడవటం.. కులం, మతం, ప్రాంతం ప్రాతిపదికన అభివృద్ధికి విరోధం కలిగించడం.. అవినీతి, లంచం తదితర కారణాల వల్ల విదేశాల బాట పడుతున్నట్టు మరి కొంతమంది చెప్పుకొచ్చారు.ఉపాధి అవకాశాలు లేకపోవడం కూడా మరో కారణం. 'సెంటర్ ఫర్ మానిటర్ ఇన్ ఇండియన్ ఎకానమీ-2022' నివేదిక ప్రకారం.. ఆ ఏడాది మొదటి 9 నెలల నిరుద్యోగ రేటు 7 శాతంగా ఉంటే డిసెంబర్‌లో 8.3 శాతానికి పెరిగింది. అర్బన్ నిరుద్యోగ రేటు 10.9 శాతంగా ఉండటం గమనార్హం. పత్రికా స్వేచ్ఛ లేకపోవడం, పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ అమలుతో ఆర్థికవ్యవస్థ మందగమనం కూడా వలసలకు కారణాలే. ఎంతో ప్రతిభ ఉన్నవారు వలసలు పోవడం వల్ల మన దేశం భారీగా నష్టపోతున్నది. నాణ్యమైన విద్య, ఉపాధి, ఉద్యోగాలను కల్పించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచి వలసలను తగ్గించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై దృష్టిసారించాలి.

# బయో ఫ్యూయెల్‌కు ప్రోత్సాహం ఏదీ?

మండించినపుడు శక్తిని ఉత్పత్తి చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. ఇంధన వాడకం నిత్యకృత్యం. వాహనాలు నడవడానికి, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఇంధనం ఎన్నో రకాలుగా ఉపయోగ పడుతున్నది. మనం ప్రతిక్షణం ఎన్నోరకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. నీరు, పెట్రోల్, డీజిల్, బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలు సహా ఎన్నో రకాల ఘన, ద్రవ, వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన ఇంధనాలు నిత్య జీవితంతో పెన వేసుకుని పోయాయి. నిత్య జీవితంలో ఇంధనాలుగా ఉపయోగ పడుతున్నాయి. సంప్రదాయ ఇంధన వనరులైన బొగ్గు, పెట్రోల్, డీజిల్, అణు ఇంధనాలు ప్రకృతిలో పరిమితంగా మాత్రమే లభిస్తాయి. వాటిని ప్రస్తుతం వినియోగిస్తున్నట్లుగా విపరీతంగా వినియోగిస్తే ప్రమాదం తప్పదు. అవసరాలకు మించి వినియోగం చేస్తూ పోతే, భవిష్యత్తు అంధకారమే. అందుకే సంప్రదాయేతర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగా చేసుకోవాల్సిన సమయం ఆసన్న మైంది.పెట్రోల్ డీజిల్ గ్యాసులకు బదులుగా బయో ఇంధన వనరులను, బయోడీజిల్, బయో గ్యాస్ వంటి ఇంధన వనరులపై ఆధారపడడం వల్ల భవిష్యత్తు తరాలకు మేలు చేసినవారం అవుతాం. కొన్ని లక్షల సంవత్సరాల క్రితం భూమి అంతర్భాగంలో చేరి, భూమి లోపల విపరీతమైన ఉష్ణం, పీడనం కారణంగా మృత జీవజాలం నుండి శిలాజ నూనెలు/బొగ్గు ఏర్పడినవి. శిలాజ నూనెలు లేదా శిలాజ ఘన పదార్థాలను (నేల బొగ్గు వంటివి) తిరిగి సులభంగా పునరుత్పత్తి కావించుటకు సాధ్యం కాదు. అలా తిరిగి శిలాజ ద్రవ్యాలు ఏర్పడాలంటే మళ్లీ కొన్ని లక్షల సంవత్సరాలు పడుతుంది. అంటే శిలాజ ఇంధనాలను వాడే కొలది వాడి నిల్వలు తగ్గుతాయి కాని పెరగవు. 19వ శతాబ్ది నుండి శిలాజ ఇంధన వాడకం ప్రపంచ వ్యాప్తంగా పెరిగి పోయింది. పరిశ్రమల్లో బాయిలర్లలో, థెర్మోపవరు ప్లాంటు బాయిలరులో బొగ్గు వాడకం ఎక్కువ. పెట్రోలు, డీజిల్లను ఇంధనంగా వాడు వాహనాలు విపరీతంగా పెరిగిపోయాయి. అందువలన శిలాజ ఇంధనాల నిల్వలు త్వరగా కరిగి, తరిగి పోతున్నాయి. ఇలాగే శిలాజ ఇంధనాల వాడకం కొనసాగితే కొన్ని వందల సంవత్సరాల తరువాత శిలాజనిల్వలు తరిగి పోతూ, బైకులు, కార్లు, బస్సులు, ట్రక్కులు, విమానాలు, ఓడలు ఏవి కదలవు. మళ్ళీ మానవుడు ఎద్దుల బండ్లను, గుర్రపు బళ్ళను, సైకిళ్ళను వాడ వలసి వుంటుంది. కనుక కొంత మేరకు పెట్రోలియం ఇంధనాల వాడకం తగ్గించే నేపథ్యంలో ఈ జీవ ఇంధనాల వైపు ప్రపంచ దృష్టి మళ్ళింది. చెట్లగింజల నుండి తీసిన కొన్ని నూనెలు ఆహార యోగ్యం కాదు. ఉదాహరణకు వేప, కానుగ. జట్రోఫా (అడవి ఆముదం, నేపాళం) వంటి అనేక నూనెలు ఆహార యోగ్యం కాదు. ఈ నూనెలను అల్కహాలసిస్ అనబడు ఎస్టరిఫికేసన్ రసాయన చర్య ద్వారా బయోడీజిల్ గా పరివర్తించి,10% వరకు డీజిల్‌లో కలిపి డిజిల్‌ను ఇంధనంగా వాహనాల్లో వాడటం వలన డీజిల్ వాడకాన్ని చాలా వరకు తగ్గించవచ్చు. డీజిల్‌తో నడిచే వాహనాల్లోని అంతర్గత దహన యంత్రం యొక్క కార్బ్యురేటరులో తగు మార్పులు చేసిన నేరుగా బయోడిజిల్‌ను వాడవచ్చును. అలాగే డీజల్‌తో నడిచే రైలు ఇంజనులలో బయోడిజిల్‌ను వాడవటం వలన కూడా డీజల్ వాడకాన్ని గణనీయంగా తగ్గించ వచ్చు. పశువుల పేడ, మూత్రాలను ఉపయోగించి బయోగ్యాస్ ఉత్పత్తి కొన్ని దశాబ్దాలుగా ఉత్పత్తి చేస్తున్న విషయం తెలినదే. అలాగే ఏదైన జీవద్రవ్య ఘన ఇంధనాన్ని తక్కువ ఆక్సిజన్ అందేలా/లేదా ఆక్సిజన్ రహిత వాతావరణంలో 450ళీ%జ%వద్ద మండించడం వలన జీవ వాయు ఇంధనం ఏర్పడుతుంది. ఘనజీవ ద్రవ్య పదార్థాలను తాపవిచ్ఛేదన / ఉష్ణవిచ్ఛేదన కావించిన హైడ్రోజన్, కార్బన్ మొనాక్సైడ్, మిథేన్, ఈథేను, ఇథైలిన్ వాయువులు ఏర్పడుతాయి. ఈ వాయువులను కండెన్సరు/ద్రవీకరణకారి లోద్రవీకరించిన ద్రవ ఇంధనం/బయోడీజిల్ ఏర్పడుతుంది. భారత గత యూపీఏ కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతి వ్యయం తగ్గించడం, వాతావరణ కాలుష్య నివారణకు, విలువైన విదేశీ మారక ద్రవ్యం మదింపుకోసం జీవ ఇంధనాల ఉత్పత్తులపై ప్రధానంగా దృష్టి నిలిపింది. ఇంధన భద్రతే విదేశాంగ విధానాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తున్న ప్రస్తుత కాలంలో శిలాజ ఇంధనాల నిల్వలు రోజురోజుకూ అడుగంటి పోతున్న కారణంగా కాక, భూ ఉష్ణోగ్రత వ్యాకోచానికి దారి తీస్తున్న, బొగ్గు పులుసు వాయువుల విడుదలను అరికట్టడానికి, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను అభివృద్ధి చేయడం అనివార్యంగా మన్మోహన్ సింగ్ ప్రభుత్వం భావించింది. శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా జీవ ఇంధనాలు (బయో ఫ్యూయెల్) అన్ని విధాలా లాభసాటిగా గుర్తించారు. శిలాజ ఇంధనం పెట్రోలు స్థానంలో, కర్బనం తక్కువగా ఉండే బయో డీజిల్ ప్రత్యామ్నాయ రవాణా ఇంధనంగా అభివృద్ధి చేసే దిశలో, ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో, బయో ఇంధన ఉత్పత్తులపై దృష్టి నిలిపింది. బయో డీజిల్ విపణి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని భావించి, నిర్ధారించి, చమురు ధరలు పెరిగిపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని భారత దేశంలో బయో డీజిల్ అభివృద్ధికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందించే దిశగా కృషి చేసింది. బయో డీజిల్ అనగా కానుగ (శాస్త్రీయ నామం:పెన్నేటి) గింజలు లేదా పెద్ద నేపాళం (జట్రోటా) గింజలనుండి తీసే నూనె. బయోడీజిల్ రెండు దశాబ్దాల క్రితమే గుర్తించినా, అది కార్యరూపం దాల్చడానికి చాలా సమయం పడుతున్నది. సస్టేనబుల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆఫ్ రూరల్ ఏరియాస్ (సూత్ర) అనే సంస్థ బెంగళూరులో బయో డీజిల్ తయారీ, వినియోగంపై విస్తృత పరిశోధన జరిపింది. బంజరు భూములు అధికంగాగల భారతావనిలో జీవ ఇంధనాన్ని ఉత్పత్తి చేయడానికి పలు పెద్ద సంస్థలు ప్రయత్నించాయి. కానుగ సాగుకు ఎంతో సాంకేతిక పరిజ్ఞానం అక్కరలేదు. కానుగ చెట్లు నెలకు ఒకటి, రెండు తడులతో మామిడి చెట్లంత పెరుగుతాయి. గృహావరణాల్లో, రోడ్ల కిరువైపులా కానుగ నాటితే ఆహ్లాదకరమైన నీడతోపాటు, వేణ్ణీళ్ళకు చన్నీ ళ్ళ తోడు లాగా ఆదాయం పెరుగుతుంది. ఈ చెట్లు 5 సంవత్సరాలు కాపు ప్రారంభించి, 30 ఏళ్ళ వరకు పంట నిస్తాయి. కానుగ స్వయంగా చీడ పీడల నివారణి అయినందున దానిపై ఎటువంటి చీడ పీడలుండవు. నరేంద్ర మోడీ గత ప్రభుత్వం ఇటీవలి కాలంలో పునరుత్పాదక ఇంధన పథకాలకు విశేష కృషి చేసింది. స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి, అవి అందు బాటు యోగ్యంగా ఉండేలా చూడటానికి ప్రాధాన్యం ఇచ్చింది. దేశంలో సులభతర వాణిజ్య నిర్వహణకు ఎంతో చేయూత అందిస్తున్నది. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు సదుపాయంగా ఉండేలా, అన్ని మంత్రిత్వ శాఖల్లో ప్రాజెక్ట్ అభివృద్ధి విభాగాలను విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విభాగాలను ఏర్పాటు చేసింది. ఇంధన పేదరికాన్ని అంతం చేసే దిశగా, స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి మార్గ నిర్దేశం చేసింది. స్వచ్ఛందంగా శిలాజ ఇంధన వినియోగం, స్వదేశీ ఇంధనాలపై మరింత ఎక్కువగా ఆధారపడటం, విద్యుత్ సేవలను పెంచడం, తాజాగా ఆవిర్భవిస్తున్న హైడ్రోజన్ వంటి ఇంధనాలవైపు మరలడం, అన్ని ఇంధన వ్యవస్థల్లో డిజిటల్ సృజనాత్మక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడం తదితర అంశాలపై ప్రభుత్వ దృష్టి కేంద్రీకృతం చేసింది.

# ప్రభుత్వ విశ్వవిద్యాలయాల బలహీనపరిచే రాజకీయ కుట్ర

## దళితుల రాజ్యాంగ విద్యా హక్కులపై బీజేపీ తో కలిసి టీడీపీ-వైఎస్సార్సీపీ రెండూ చేసిన సమాన దాడి

గత 20 ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్లోని ఎస్వీయూ, ఎన్ యూ, ఏయూ. కెయూ. వంటి ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు పేదలు, దళితులు, బహుజనులు, ఆదివాసీల ఉన్నత విద్యకు జీవనాధారంగా నిలిచాయి.

కానీ గత దశాబ్ద కాలంగా, కేంద్రం లోని బీజేపీ మరియు రాష్ట్రం లో అధికారంలోకి వచ్చిన టీడీపీ కానీ%ొ% వైఎస్సార్సీపీ కానీ%ొ% దళిత విద్య అభివృద్ధికి రాజ్యాంగం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, ప్రభుత్వ విద్యా వ్యవస్థను క్రమంగా బలహీనపరిచే పనిలో నిమగ్నమయ్యాయి.

ఇది యాదృచ్ఛికం కాదు ౦ రాజకీయంగా ఒకే వర్గానికి లాభపడేలా రూపొందించిన ప్రైవేటీకరణ%-%అనుచర వ్యవస్థ.

బీజేపీ మరియు టీడీపీ ప్రభుత్వంలో జరిగిన వ్యవస్థత దళిత నిర్లక్ష్యం

బీజేపీ మరియు టీడీపీ పాలనలో, విశ్వవిద్యాలయాల్లో ఫ్యాకల్టీ నియామకాలు దాదాపు ఆపివేశారు. ఎస్ సీ, ఎస్ టీ బీసీ బ్యాక్ లాగ్ పోస్టులు ఏళ్ల తరబడి భర్తీ చెయ్యక పోవడం. రిజర్వేషన్ రోస్టర్ పాటించబడకపోవడం పై పలుమార్లు నిరసనలు వెల్లువెత్తాయి. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వేల కోట్లు పెరిగి ? పేద/ ఎస్ సీ / ఎస్ టీ విద్యార్థులు కాలేజీల నుంచి తీయబడిన ఉదంతాలు ఎన్నో. ప్రైవేట్ యూనివర్శిటీల స్థాపనకు భారీ ప్రోత్సాహం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ విద్యా సంస్థలు ఉద్దేశపూర్వకంగా బలహీన పరచ పడ్డాయి. అంటే టీడీపీ పాలనలో ప్రైవేటీకరణ రాజ్యం వచ్చి, దళిత%-%పేద విద్యార్థులు ఉన్నత విద్యాలయాల నుండి నుంచి బయటికి తోసేయబడ్డారు.

**బీజేపీ మరియు వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో పరిస్థితి మరింత దిగజారింది**

బీజేపీ మరియు వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత "దళిత ప్రగతి" అని ప్రచారం చేసుకొంటూ గ్రౌండ్. రియాలిటీ లో మాత్రం దళితులకు తీవ్రయిన ద్రోహం చేశారు: విశ్వవిద్యాలయాల్లో 70%-%80% ఫ్యాకల్టీ ఖాళీలు అలాగే ఉంచడం, ఎస్ సీ / ఎస్ టీ, బీసీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చెయ్యక పోవడం. రిజర్వేషన్ల అమలు ? పేపర్ మీద మాత్రమే చూపించే వారు. పీజీ, పీహెచ్ డి స్కాలర్షిప్లు నెలల తరబడి బకాయిలు ఉండేవి. పరిశోధన ఫండింగ్ 70% తగ్గింప బడింది. అనేక విభాగాలు ? సిబ్బంది లేక మూతపడ్డ స్థితి కి తీసుకొచ్చారు. పర్యవసానం గా దళిత పీహెచ్ డి స్కాలర్ల సంఖ్య 45% పడిపోయింది.


అదే సమయంలో: ప్రైవేట్ విద్యాసంస్థలకు మళ్లీ ప్రోత్సాహం ఇవ్వడం ఎక్కువయింది.
ప్రైవేట్ కళాశాలలకు వేల కోట్లు బిల్లులు క్లియర్ చెయ్యడం. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు ? ఆర్థిక సంక్షోభంలో పడిపోయేలా వదిలేయడం. అంటే వైఎస్సార్సీపీ పాలనలో
"ప్రచారం పెద్దది %-% పనులు శూన్యం %-% దళిత విద్యార్థుల భవిష్యత్తుకు భారీ నష్టం."

కేంద్రం లోని బీజేపీ మరియు రాష్ట్రం లో రెండు పార్టీల పాలనలో దళిత విద్యపై జరిగిన సాధారణ దాడులు

ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఫ్యాకల్టీ నియామకాలు ఆపేశారు
ఎస్ సీ/ఎస్ టీ, బీసీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయలేదు
రిజర్వేషన్ అమలు పక్కదారి పట్టించారు
ప్రభుత్వ కళాశాలలకు నిధులు తగ్గించారు
విద్యా ప్రైవేటీకరణను గరిష్టంగా ప్రోత్సహించారు
ప్రభుత్వ హాస్టల్లు, మెస్లు బలహీనమయ్యాయి
దళిత విద్యార్థుల డ్రాప్అవుట్ మూడు రెట్లు పెరిగింది
రెండు పార్టీలూ చేసిన ఈ చర్యల ఫలితంగా:
దళిత విద్యార్థి ఉన్నత విద్యలోకి వెళ్లే అవకాశమే కత్తిరించబడింది.

రాజ్యాంగం ఇచ్చిన దళిత విద్యా హక్కులను ఇలా ఉల్లంఘించారు
టీడీపీ%-%వైఎస్సార్సీపీ ప్రభుత్వాలు రెండూ క్రింది రాజ్యాంగ ఆర్టికల్స్ను పరోక్షంగా ఉల్లంఘించాయి:

ఆర్టికల్ 14 %-% సమానత్వ హక్కు, విద్య సమానంగా అందుబాటులో ఉంచాలి. కానీ ప్రభుత్వ విద్య బలహీనపడి, ప్రైవేట్ విద్య ఖరీదైంది.



డా. దామోదర రావు తానికొండ
ఏ ఐ సీ సీ నేషనల్ కోఆర్డినేటర్
ఎస్సీ విభాగం. ఆంధ్ర ప్రదేశ్

ఆర్టికల్ 15(4), 15(5) %-% ఎస్ సీ / ఎస్ టీ / బీసీ లకు ప్రత్యేక రిజర్వేషన్లు.
ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలహీనపర్చడం = ఈ రిజర్వేషన్ అవకాశాలను అడ్డుకోవడం.
ఆర్టికల్ 21 ఎ %-% విద్య హక్కు. విద్యను అందుబాటులో ఉంచాల్సింది పోయి, ప్రభుత్వ విద్యను కూల్చేశారు.
ఆర్టికల్ 46 %-% దళితుల విద్యా అభివృద్ధి పట్ల రాష్ట్రపు బాధ్యత:
రాష్ట్రం ఎస్ సీ / ఎస్ టీ ల విద్యా ప్రయోజనాలను ప్రత్యేకంగా ప్రోత్సహించాలి అని రాజ్యాంగం చెబుతుంది. కానీ రెండు పార్టీలూ ౦ దీనికి పూర్తిగా వ్యతిరేకంగా పనిచేశాయి.

ఆర్టికల్ 335 %-% ఎస్ సీ / ఎస్ టీ ల ప్రయోజనాలను పరిగణించాలి
ఫ్యాకల్టీ పోస్టులను ఖాళీగా ఉంచడం ? ఎస్ సీ / ఎస్ టీ ఉపాధ్యాయుల అవకాశాలను నాశనం చేయడం.

రెండు పార్టీల పాలనలో ఏపీ లో విద్యా వ్యవస్థపై వచ్చిన నష్టం
విద్యార్థుల నమోదు 60% తగ్గింది
పరిశోధన 70% తగ్గింది
ఎస్ సీ / ఎస్ టీ డ్రాప్అవుట్ 3 రెట్లు పెరిగింది
50౦ విభాగాలు ? సిబ్బంది లేక మూతపడే స్థితి
300౦ ఎస్ సీ / ఎస్ టీ, పీహెచ్ డి విద్యార్థులు ? గైడ్ లేక నిలిచిన స్థితి దళిత స్కాలర్ల సంఖ్య 45% తగ్గింది

ఇది "విద్యాసంక్షోభం" కాదుదళితుల భవిష్యత్తును కత్తిరించే రాజకీయ కుట్ర.

అంబేద్కర్ కలను రక్షించేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే ౦ ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లేదా గత వైఎస్సార్సీపీ కాదు అంబేద్కర్ కల:

సమాన విద్య, నీతి, సామాజిక న్యాయం, బహుజన సాధికారత, ఈ విలువలు టీడీపీ%-%వైఎస్సార్సీపీ పాలనలో రెండింట్లోనూ హానికి గురయ్యాయి.

విద్యను రక్షించడం = దళిత హక్కులను రక్షించడం. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను కాపాడడం = రాజ్యాంగాన్ని కాపాడడం.
దళిత భవిష్యత్తును రక్షించడం = దేశాన్ని రక్షించడం.

# అభివృద్ధి వైపు మావోయిస్టు ప్రాంతాలు

**రాయ్ పూర్ :** రాజ్యాంగపై, ప్రభుత్వాలపై విశ్వాసం లేక.. దశాబ్దాలుగా నక్సలైట్లు, మావోయిస్టుల పేరుతో ప్రత్యామ్నాయ ఉద్యమాలు నడిపారు. అయితే మొదట్లో ఉద్యమ సిద్ధాంతాలు బాగానే ఉన్నాయి. ప్రజలు మద్దతు ఇచ్చారు. కానీ క్రమంగా ఉద్యమ సిద్ధాంతం దారితప్పింది. దీంతో ప్రజలు దూరమవుతూ వచ్చారు. ప్రస్తుతం సంఘ విద్రోహ శక్తులుగా మారారు. దీంతో కేంద్రం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల ఏరివేత చేపట్టింది. చాలా మంది ఎన్‌కౌంటర్‌లో హతమవ్వగా, వందల మంది లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు. దీంతో మావోయిస్టుల కారణంగా అభివృద్ధికి దూరంగా ఉన్న గ్రామాల్లో అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి.తెలంగాణ?ఛత్తీస్‌గఢ్ సరిహద్దు గ్రామం కొండపల్లి మావోయిస్టు ప్రభావిత గ్రామం. సవంత్సరాలుగా అక్కడ అభివృద్ధి జాడలేదు. ప్రాథమిక వసతులు కూడా లేకుండా ప్రజలు జీవనం సాగిస్తున్నారు. సమస్యలతో సహవాసం చేస్తున్నారు. మావోయిస్టుల అంతంతో ఇప్పుడు ఆ గ్రామంలో అభివృద్ధి ఆశలు చిగురించాయి. చెక్కించిన మావోయిస్టుల కారణంగా అనేక సంవత్సర్లుగా పెడుతూ ఉన్న ఆటంకాలు తొలగిపోయాయి. ప్రాథమిక వసతులు లేకుండా వింత పరిస్థితుల్లో జీవిస్తున్న ప్రజలకు కొత్త ఆశ కలిగింది.కొండపల్లి గ్రామానికి మొబైల్ టవర్ ఏర్పాటు కావడంతో గ్రామస్తులు సంబరాలు మొదలయ్యాయి. పలువురు దూర ప్రాంత బంధువులతో సంభాషణ జరపడం ప్రారంభించారు, సాంకేతిక పరిజ్ఞానం స్ఫూర్తిగా మారింది. గ్రామానికి రహదారులు, పాఠశాలలు, 



వైద్య సదుపాయాలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాన్ని కొత్త దిశగా నడిపిస్తున్నాయి.తొలి మూడు అగ్రిమెంట్ల ఆధారంగా, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతున్న ప్రత్యేక పథకాల ద్వారా కొండపల్లి వంటి గ్రామాలకు సాంకేతిక మరియు మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధికి దారి తీస్తోంది. దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మూడు అగ్రిమెంట్లతో తమ భవిష్యత్ మారుతుందని సంబురాలు చేసుకుంటున్నారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నియాద్ నెల్లార్ వంటి అంటే నా గ్రామము.. నా అభివృద్ధి అనే పథకంలో భాగంగా నక్సల్ ప్రభావిత గ్రామాల్లో కొండపల్లికి మొబైల్ తీసుకువచ్చారు.

# లోకాయుక్త కోసం అన్నాహజారే దీక్ష

**న్యూఢిల్లీ :** సామాజిక కార్యకర్త అన్నాహజారే మరోసారి నిరాహార దీక్ష చేపట్టనున్నట్టు ప్రకటించారు. తన స్వగ్రామం మహారాష్ట్రలోని రాలేగావ్ సిద్ధిలో జనవరి 30న దీక్ష చేస్తున్నట్టు తాజాగా వెల్లడించారు. లోకాయుక్త చట్టం అమలు విషయంలో మహారాష్ట్ర సర్కారు విఫలమయ్యిందని ఆయన ఆరోపించారు. ప్రజా సంక్షేమానికి ఎంతో కీలకమైన ఈ చట్టంపై పలుసార్లు హామీలు ఇచ్చినప్పటికీ దానిని విస్మరిస్తున్నారని హజారే విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ తాను నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు అన్నాహజారే తెలిపారు. తాను చేపట్టేబోయే ఈ నిరాహార దీక్షయే చివరిది అవుతుందేమోనని ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం.లోకాయుక్త చట్టం అమలు కోసం 2022లోనే అన్నా హజారే రాలేగావ్ సిద్ధిలో నిరాహార దీక్షకు దిగారు. అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న ఉద్ధవ్ ఠాక్రే ఇచ్చిన హామీతో దీక్షను విరమించారు. అనంతరం ప్రభుత్వం ఓ కమిటీ ఏర్పాటుచేసి.. బిల్లును తయారుచేసింది. ఈ బిల్లును శాసనసభ ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం పంపింది. చట్టం విషయంలో ఎటువంటి పురోగతి లేకపోవడంతో 



క్షేత్రస్థాయిలో అమలు కాలేదని అన్నాహజారే మండిపడ్డారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు తాను ఏడుసార్లు లేఖలు రాసినప్పటికీ ఎలాంటి స్పందనా రాలేదన్నారు. అందుకే నిరాహార దీక్ష చేయాలని నిర్ణయించుకున్నట్టు స్పష్టం చేశారు. ఏళ్లు గడుస్తున్నా లోకాయుక్త చట్టాన్ని క్షేత్రస్థాయిలో ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదో తెలియట్లేదని ఆయన విమర్శించారు.కాగా, 2011లో జన లోక్‌పాల్‌పై అన్నాహజారే చేపట్టిన ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరించి.. కేంద్రంలోని నాటి యూపీయే ప్రభుత్వం లోక్‌పాల్ చట్టాన్ని తీసుకొచ్చింది. అవినీతి వ్యతిరేక ఉద్యమాన్నిఢిల్లీ రామ్‌లీలా మైదానంలో మొదలుపెట్టిన సంగతి తెలిసిందే. కాలాంతరంలో జన్ లోక్ పాల్ కోసం పట్టుబట్టిన హజారే.. తన ఉద్యమాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. ఇక, 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీయే దారుణ ఓటమికి ఈ ఉద్యమం కూడా ఓ కారణం. బేజేపీ మ్యానిఫెస్టోలో సమర్థ లోక్ పాల్ కోసం హామీ ఇచ్చింది. కానీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆచరణలో ఒరగబెట్టింది ఏమీ లేదని హజారా విమర్శించారు.

# ఇండిగో వ్యవహారం వెనుక కుట్ర

**న్యూఢిల్లీ :** ఇండిగో సంస్థకు సంబంధించిన విమానాలు అర్థంతరంగా ఆగిపోవడం మనదేశంలో తీవ్ర కలవరాన్ని కలిగించాయి.. వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు విమానాశ్రయాలకు పరిమితమయ్యారు. ఉన్నట్టుండి విమానాలు ఆగిపోవడంతో ప్రయాణికులు నరకం చేశారు.. వాస్తవానికి విమానాలు ఆగిపోవడం మన దేశ చరిత్రలో ఇదే తొలిసారి.. ప్రకృతి విపత్తులు చోటు చేసుకున్నప్పుడు.. ఇతర సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు విమానాలను నిలిపివేస్తారు. కానీ ఎటువంటి కారణాలు లేకుండానే ఇండిగో సంస్థ విమానాలు ఆపివేయడం దేశవ్యాప్తంగా ఇబ్బందికరమైన వాతావరణాన్ని కలిగించింది.విమానాలు ఆగిపోవడం వెనక టర్కీ దేశం పాత్ర అనుమానాస్పదంగా కనిపిస్తోందని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇండిగో సంస్థకు టర్కీస్ ఎయిర్ లైన్స్ తో విస్తృతమైన కోడ్ షేర్ బాండింగ్ ఉంది. టర్కీస్ ఎయిర్లైన్స్ ను నేరుగా టర్కీ ప్రభుత్వమే నియంత్రిస్తోంది.కొన్ని సంవత్సరాలుగా భారత్, టర్కీ మధ్య అంత గొప్పగా సంబంధాలు లేవు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్ కు టర్కీ బహిరంగ మద్దతు పలికింది. దీంతో భారతీయ కంపెనీలు టర్కీని బహిష్కరించాయి.. అంతేకాదు టర్కీ అధ్యక్షుడి కుమార్తెకు ప్రయోజనం కలిగించే సెలేబి ఏర్పోర్ట్ సర్వీసెస్ కాంట్రాక్టు ను భారత రద్దు చేసింది. అహ్మదాబాదులో ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి గురికావడానికి ముందు మనదేశంలో టర్కీ దేశానికి చెందిన విమానాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అహ్మదాబాద్ ప్రమాదం తర్వాత ప్రజలు సహజంగానే ఎయిర్ ఇండియా వైపు దృష్టిస్తారించారు. ఈ కుట్ర అనేక రకాలుగా మలుపులు తిరిగింది.. పుతిన్ మనదేశంలో 



పర్యటిస్తున్నప్పుడే పశ్చిమ దేశాలు సరికొత్త వ్యూహాలు అవలంబించాయి.. అయితే ఈ వ్యవహారం వెనుక టర్కీ మాత్రమే కాకుండా, ఇంకా చాలా దేశాలు ఉన్నాయని తెలుస్తోంది. 2020లో ట్రంప్ భారత్లో పర్యటిస్తున్నప్పుడు సిఏఏ వ్యతిరేక నిరసనలు ఎలా అయితే వ్యక్తమయ్యాయో.. పుతిన్ భారతలో పర్యటిస్తున్నప్పుడు కూడా పశ్చిమ దేశాలు అదే విధంగా అసౌకర్యానికి గురయ్యాయి.ప్రస్తుతం మన దేశంలో పెళ్లిళ్లు, ఇతర వేడుకలు విస్తృతంగా జరుగుతూ ఉంటాయి. ఈ మార్కెట్ మొత్తాన్ని స్తంభింప చేయడానికి ఈ విధమైన కుట్రలకు పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. ఈ సంక్షోభానికి ఇండిగో సంస్థలో ఉన్న అంతర్గత బలహీనతలు కూడా ఒక కారణమని తెలుస్తోంది. పౌర విమానయాన శాఖ పైలెట్ ల విశ్రాంతి సమయాన్ని పెంచింది.. ఈ నిబంధనలను 2024 జనవరిలో విడుదల చేసింది. అయితే వీటిని ఇండిగో సంస్థ మాత్రం పాటించలేదు.. సొంత పైలెట్ అకాడమీ ఉన్నప్పటికీ సకాలంలో పైలెట్లను ఇండిగో సంస్థ నియమించుకోలేదు. ఇండిగో సంస్థలో గంగువాల్ కుటుంబం తమ వాటాలను నిరంతరం విక్రయించుకునే పనిలో పడింది. అందులో వాటాలను పశ్చిమ దేశాలకు చెందిన బ్యాంకులు కొనుగోలు చేశాయి. అందువల్లే ఇటీవల విమానాలను తెలివిగా నిలిపివేశాయి.ప్రభుత్వం పైలెట్ల విశ్రాంతి సమయాన్ని.. రాత్రి కాలంలో ఆపరేషన్ల నియమాలను అత్యంత కఠిన తరం చేసింది. దీంతో రోజుకు 2300 విమానాలను నడిపే ఇండిగో సంస్థ మీద విపరీతమైన ఒత్తిడి పడింది. పైలెట్లు విమానాలు నడపడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ.. కంపెనీ కావాలనే విమానాలను నిలిపివేసిందని తెలుస్తోంది. పలువురు పైలెట్లు విజిల్ బ్లోయర్లుగా ముందుకు వచ్చి ఈ నిజాలను వెల్లడించారు.

# అతడి మాటలు ఎవరూ నమ్మొద్దు

కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి మార్పు అంశం మరోసారి కలకలం రేపింది. తన మద్దతుదారుడైన ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రంగా స్పందించారు. ఇక్బాల్ హుస్సేన్ మాటలను ఎవరూ నమ్మవద్దని, అతడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శనివారం వ్యాఖ్యానించారు. అంతకుముందు, ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ, జనవరి 6న డీకే శివకుమార్ ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. “6, 9 తేదీలు డీకేకు అదృష్ట సంఖ్యలు. ఆయనకు అవకాశం ఇవ్వాలన్న డిమాండ్‌పై అధిషా‘నం సానుకూలంగా స్పందిస్తోంది. పార్టీ నిర?యానికి మేమంతా కట్టుబడి ఉంటాం” అని ఆయన పేర్కొన్నారు. ఇక్బాల్ వ్యాఖ్యలకు మరో ఎమ్మెల్యే శివగంగ బసవరాజ్ కూడా మద్దతు పలికారు. ఈ పరిణామాలపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందిస్తూ.. నాయకత్వ మార్పు విషయంలో పార్టీ అధిషా‘నం ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. నాయకత్వ మార్పుపై ఎవరూ బహిరంగంగా మాట్లాడవద్దని పార్టీ నాయకత్వం పలుమార్లు హెచ్చరించినప్పటికీ, నేతలు వ్యాఖ్యలు చేస్తూనే ఉన్నారు. కాగా, తన బలాన్ని ప్రదర్శించేందుకు విందు సమావేశం ఏర్పాటు చేస్తున్నారన్న ప్రచారాన్ని కూడా డీకే శివకుమార్ కొట్టిపారేశారు. తన తరఫున ఎవరూ మాట్లాడవద్దని, పార్టీలో ముఖ్యమంత్రితో 



సహా 140 మంది ఎమ్మెల్యేలు ఒకే గ్రూప్ అని ఆయన స్పష్టం చేశారు.

## శివరాజ్ సింగ్ చౌహాన్‌కు పొంచి ఉన్న ముప్పు..



మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ నుంచి ముప్పు పొంచి ఉన్నట్లు కేంద్ర హోంశాఖ హెచ్చరించింది. ఈ మేరకు ఇంటెలిజెన్స్ వర్గాల నుంచి కూడా సమాచారం అందడంతో కేంద్రం ఇప్పటికే ఆయనకు కల్పిస్తున్న జెడ్ ప్లస్ భద్రతని మరింత కట్టుదిట్టం చేసింది. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను పాక్ గూఢచార సంస్థ ఐఎస్ఐ లక్ష్యంగా చేసుకుందని, ఆయన గురించిన సమాచారాన్ని ఐఎస్ఐ సేకరిస్తున్నట్లు తాము గుర్తించామని పేర్కొంటూ మధ్యప్రదేశ్ డీజీపీకి కేంద్ర హోంశాఖ ఒక లేఖ పంపింది. ఈ హెచ్చరికలతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది, భోపాల్‌లోని ఆయన నివాసం వద్ద భద్రతను సమీక్షించి పటిష్టం చేశారు. అటు ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసం వద్ద కూడా భద్రతను పెంచారు. ప్రస్తుతం ఉన్న భద్రతాసిబ్బందికి అదనంగా మరి కొంతమందిని మోహరించారు. అయితే ఇప్పటికే %%ం సెక్యూరిటీ ఉండగా.. దానిని మరింత పటిష్టం చేయడం కోసం ఎంతమందిని పెంచారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. అయితే ఈ హెచ్చరికల నేపథ్యంలోనూ శివరాజ్ సింగ్ చౌహాన్ తన రోజువారీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శనివారం భోపాల్‌లోని స్మార్ట్ సిటీ పార్కులో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతిరోజూ మొక్కలు నాటాలనే తన సంకల్పంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టానని, పచ్చదనం పెంచేందుకు అందరూ కలిసి రావాలని ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాగా భారత్‌లో జెడ్ ప్లస్ కేటగిరీని అత్యంత కట్టుదిట్టమైన భద్రతగా పరిగణిస్తారు. ఈ కేటగిరీ కింద 10 మందికి పైగా ఎన్ఎస్‌జీ కమాండోలతోపాటు, మొత్తం 55 మంది శిక్షణ పొందిన సిబ్బంది ఒక వ్యక్తి భద్రతా విధుల్లో ఉంటారు. ఈ కమాండోలు మార్షల్ ఆర్ట్స్‌లోనూ నిషా?తులు.

## ‘ఇలాంటి వాళ్లకు గుణపాఠం నేర్పాలి’
## హిట్ అండ్ రన్ కేసులో సుప్రీంకోర్టు వ్యాఖ్య



మహారాష్ట్ర రాజధాని ముంబైలో గత ఏడాది చోటుచేసుకున్న హిట్ అండ్ రన్ కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తనకు బెయిల్ ఇవ్వాల్సిందిగా కోరుతూ.. నిందితుడు మిహిర్ షా వేసిన పిటిషన్‌పై దర్యాప్తు చేపట్టేందుకు నిరాకరించింది. ఇలాంటి వాళ్లకు తగిన గుణపాఠం నేర్పించాల్సిందేనని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. బైక్‌పై వెళ్తున్న దంపతులను నిందితుడు తన కారుతో అతివేగంగా ఢీకొట్టడమే కాకుండా, అక్కడి నుంచి పరారయ్యాడని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొన్నది. చేసిన నేరానికి అతడు కొద్ది రోజులపాటు జైల్లోనే ఉండాలని ఆదేశించింది. కాగా గత ఏడాది ముంబైలోని వర్లీ ప్రాంతంలో శివసేన నేత రాజేశ్ షా కుమారుడు మిహిర్ షా మద్యం మత్తులో బీఎండబ్ల్యూ కారును వేగంగా నడుపుతూ ముందు వెళ్తున్న స్కూటీని ఢీకొట్టాడు. దాంతో స్కూటీపై ఉన్న దంపతులు ఎగిరిపడ్డారు. అనంతరం కారు మహిళపై నుంచి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కావేరి నక్వా (45) అనే మహిళ అక్కడికక్కడే మరణించింది. ఆమె భర్త గాయపడ్డారు. ఇదిలావుంటే ప్రమాదం తర్వాత మిహిర్ కొద్ది దూరంలో తన కారును వదిలేసి ఆటోలో అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ఈ క్రమంలో హిట్ అండ్ రన్ కేసులో బెయిల్ ఇవ్వాలని మిహిర్ ముంబై హైకోర్టులో పిటిషన్ వేశారు. కానీ న్యాయస్థానం బెయిల్‌ను తిరస్కరించింది. దాంతో అతడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు.

## ఢిల్లీలో ‘తీవ్ర’స్థాయికి వాయు కాలుష్యం...



దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం మరోసారి ప్రమాదకర స్థాయికి చేరింది. గాలి నాణ్యత ‘తీవ్ర’ కేటగిరీకి పడిపోవడంతో, వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ శనివారం కీలక నిర?యం తీసుకుంది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ వ్యాప్తంగా గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్) కింద మూడో దశ ఆంక్షలను తక్షణమే అమలులోకి తెస్తున్నట్లు ప్రకటించింది. శుక్రవారం ఉదయం ఢిల్లీ వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) 400 మార్కును దాటడమే ఈ నిర?యానికి కారణం. గత మూడు రోజులుగా ఏక్యూఐ క్రమంగా పెరుగుతూ వచ్చింది. డిసెంబర్ 10న 259గా ఉన్న సూచీ, 12వ తేదీ నాటికి 349కి చేరి, చివరకు ‘తీవ్ర’ స్థాయిని దాటింది. చాలా తక్కువ వేగంతో వీస్తున్న గాలులు, స్థిరమైన వాతావరణం కారణంగా కాలుష్య కారకాలు గాలిలోంచి బయటకు వెళ్లకుండా ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలోనే పేరుకుపోయాయని %జూూవీ% వివరించింది. ముఖ్యంగా శీతాకాలంలో అధికంగా ఉండే పీఎం 2.5 కణాలు ప్రమాదకర స్థాయిలో ఉన్నట్లు వెల్లడించింది. మూడో దశ ఆంక్షలలో భాగంగా, ఇప్పటికే అమల్లో ఉన్న ఒకటి, రెండు దశల నిబంధనలతో పాటు మరిన్ని కఠిన చర్యలు చేపట్టనున్నారు. ముఖ్యంగా, ఢిల్లీ బయట రిజిస్టర్ అయిన బీఎస్-4 డీజిల్ తేలికపాటి వాణిజ్య వాహనాలు (%వాజఎ%) రాజధానిలోకి ప్రవేశించడంపై నిషేధం విధించారు. అయితే, నిత్యావసర సరుకులు, అత్యవసర సేవలు అందించే వాహనాలకు దీని నుంచి మినహాయింపు ఇచ్చారు. అదే సమయంలో, బీఎస్-3, అంతకంటే పాత డీజిల్ వాణిజ్య వాహనాలపై పూర్తి నిషేధం కొనసాగుతుందని, వాటికి అత్యవసర సేవల్లో ఉన్నప్పటికీ ప్రవేశం లేదని స్పష్టం చేశారు. నిర్మాణ ప్రదేశాల్లో దుమ్ము నియంత్రణ చర్యలను కఠినంగా తనిఖీ చేయాలని, కాలుష్యానికి కారణమయ్యే కార్యకలాపాలపై నిఘా పెంచాలని అధికారులను %జూూవీ% ఆదేశించింది. పౌరులందరూ ‘గ్రాప్-3’ నిబంధనలను పాటించి సహకరించాలని కోరింది. వాతావరణ శాఖ అంచనాల ఆధారంగా గాలి నాణ్యతను నిరంతరం సమీక్షిస్తామని సబ్-కమిటీ తెలిపింది.

# రేవంత్ సర్కార్ సరికొత్త రికార్డు..

## బీఆర్ఎస్ హయాం కంటే రెట్టింపు, 2 ఏళ్లలో రూ.1685 కోట్లు పంపిణీ

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం కొత్త రికార్డు సృష్టించింది. సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీకి సంబంధించి అరుదైన మైలురాయిని అందుకుంది. అధికారంలోకి వచ్చిన గత రెండేళ్లలో 3.76 లక్షల మంది లబ్ధిదారులకు డబ్బులు అందించించి. ఆపదలో ఉన్నవారికి ఏకంగా రూ. 1,685.79 కోట్ల వైద్య సహాయం అందించింది. ఇక గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన నిధులతో పోలిస్తే.. ఇది దాదాపు రెట్టింపు అని అధికార వర్గాలు వెల్లడించాయి.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇటీవలె రెండేళ్లు పూర్తి చేసుకున్న వేళ.. తాజాగా ప్రభుత్వం ముఖ్యమైన రికార్డును అందుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త రికార్డును దక్కించుకుంది. 2023 డిసెంబర్ 7వ తేదీ నుంచి 2025 డిసెంబర్ 6వ తేదీ వరకు గత రెండేళ్లలో మొత్తం 3,76,373 మంది లబ్ధిదారులకు రూ. 1,685.79 కోట్ల వైద్య సహాయాన్ని అందించినట్లు గణాంకాలు చెబుతున్నాయి.ఇక గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు.. ఏటా సగటున రూ. 450 కోట్లు మాత్రమే సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ అయ్యేది. కానీ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సంవత్సరానికి సగటున రూ. 850 కోట్ల మేర నిధులను వెచ్చించినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఈ గణాంకాలు పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ఎంతటి



ప్రాధాన్యత ఇస్తోందో స్పష్టం చేస్తున్నాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి.ఇక సీఎం సహాయ నిధి ద్వారా రాష్ట్ర ప్రజలకు వైద్య సహాయం రెండు ప్రధాన విధానాల్లో అందుతోంది. మొదటిది లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ) విధానం ద్వారా 27,421 మంది లబ్ధిదారులకు రూ. 533.69 కోట్ల సహాయాన్ని అందించారు. ఈ సహాయం నిమ్స్, ఎంఎన్జే క్యాన్సర్ ఆస్పత్రి వంటి ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కోసం ముందుగానే ఖర్చు భరించేందుకు విడుదల చేశారు. ఈ లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా నిమ్స్ ఆస్పత్రిలో ఎక్కువగా కేసులు మంజూరు కావడం వల్ల పేదలకు అత్యాధునిక వైద్య సేవలు ఆర్థిక భారం లేకుండా అందుబాటులోకి వచ్చాయని సర్కార్ పేర్కొంది.ఇక రెండో మార్గం.. వివిధ రకాల అనారోగ్యం, రోగాలతో ప్రైవేటు లేదా కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స తీసుకున్న వారు.. అక్కడ ట్రీట్‌మెంట్ ఖర్చులు చెల్లిస్తారు. ఆ తర్వాత సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకుని.. తిరిగి పొందే రీయింబర్స్‌మెంట్ విధానం ద్వారా అందిస్తున్నారు. ఈ విధానంలో గత 2 ఏళ్లలో రాష్ట్రంలో 3,48,952 మందికి రూ.1,152.10 కోట్లు అందించినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి.మరోవైపు.. సీఎంఆర్ఎఫ్ నిధుల పంపిణీ ప్రక్రియలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తి పారదర్శకత పాటిస్తోందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఇందులో ఏ ఒక్క దళారీ డబ్బులు దండుకునే అవకాశం లేకుండా దరఖాస్తులను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే స్వీకరిస్తున్నట్లు తెలిపాయి. ఆధార్ ధృవీకరణ తర్వాత.. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుడి పేరు, బ్యాంక్ ఖాతా వివరాలతో జారీ చేస్తున్నట్లు వెల్లడించాయి.సాధారణంగా సంవత్సరానికి రూ. 1.60 లక్షల లోపు కుటుంబ ఆదాయం ఉన్న తెలంగాణ నివాసితులు ఈ పథకానికి అర్హులు అని ప్రభుత్వం తెలిపింది. ఆరోగ్యశ్రీ పథకానికి అదనంగా పనిచేస్తున్న ఈ సీఎం సహాయ నిధి.. అనారోగ్యం కారణంగా ఆర్థికంగా కుంగిపోయే కుటుంబాలకు గొప్ప భరోసా ఇస్తూ.. ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తోంది.

# మరోసారి వార్తల్లోకి దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి జంట

**హైదరాబాద్ :** లుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి జంట మరోసారి వార్తల్లోకి ఎక్కారు. మాధురి పుట్టినరోజు సందర్భంగా గురువారం రాత్రి మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో నిర్వహించిన పార్టీపై పోలీసులు దాడి చేశారని సమాచారం. అనుమతి లేకుండా మద్యం, హుక్కా పరికరాలతో పార్టీ చేసుకుంటున్నారనే సమాచారంతో ఈ ఆకస్మిక తనిఖీ జరిగిందని తెలుస్తోంది. ఈ ఘటనతో వీరిద్దరూ పోలీసుల అదుపులోకి వెళ్లినట్లు సమాచారం.తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి జంట గురించి తెలియని వారుండరు. ఇక తాజాగా దివ్వెల మాధురి బిగ్‌బాస్ షోలో పాల్గొని, తన పాపులారిటీని మరింత పెంచుకుంది. ఈ లవ్‌బర్డ్స్ గురించి నిత్యం ఏదో వార్త వస్తూనే ఉంటుంది. ఈక్రమంలో తాజాగా దువ్వాడ శ్రీనివాస్ , మాధురిలు వివాదంలో చిక్కుకున్నారు. ఈ జంటను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మాధురి బర్త్‌డే సందర్భంగా మొయినాబాద్‌లోని ది పెండెంట్ ఫామ్‌హౌస్‌లో పార్టీ నిర్వహించి... అనుమతి లేకుండా మద్యం తీసుకుంటున్నారనే సమాచారంతో.. ఎస్ఓటీ పోలీసులు దాడి చేసి, వారిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.డిసెంబర్ 12న దివ్వెల మాధురి పుట్టిన రోజు సందర్భంగా మొయినాబాద్‌లోని ది పెండెంట్



ఫామ్‌హౌస్‌లో దువ్వాడ శ్రీనివాస్ గురువారం రాత్రి పార్టీ నిర్వహించారని తెలుస్తోంది. అయితే ఈ పార్టీకి ఎలాంటి అనుమతి లేదని సమాచారం. అలానే పార్టీలో మద్యంతో పాటు మత్తు పదార్థాలు కూడా ఉన్నాయని వార్తలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పార్టీ గురించి స్థానిక పోలీసులకు, ఎస్ఓటీ పోలీసులకు అందిన పక్కా సమాచారంతో ఫామ్‌హౌస్‌పై సంయుక్తంగా దాడి చేసి బర్త్‌డే పార్టీని భగ్నం చేశారు. ఎలాంటి అనుమతి లేని 10 విదేశీ మద్యం బాటిళ్లు, ఏడు హుక్కా పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం పోలీసులు దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురిలను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.దువ్వాడ శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో సభ్యుడిగా (ఎమ్మెల్సీగా) పనిచేస్తున్నారు. 2024లో ఆయన తన కుటుంబాన్ని విడిచిపెట్టి దివ్వెల మాధురితో కలిసి ఉంటున్నారు. టెక్కలిలోని దువ్వాడ నివాసం ముందు ఆయన భార్యాపిల్లలు ధర్నా చేయడంతో ఈ జంట వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇక అప్పటి నుంచి వీరిద్దరూ ఓపెన్‌గా తమ బంధం గురించి మాట్లాడుతున్నారు. బయట ఫంక్షన్లు, కార్యక్రమాలకు జంటగా కలిసే వెళున్నారు.ఇదిలా ఉంటే.. బిగ్‌బాస్ 9 తెలుగుకి దివ్వెల మాధురి వైల్డ్‌కార్డ్ ఎంట్రీగా వెళ్లింది. ముచ్చటగా మూడు వారాల పాటు హౌస్‌లో ఉంది దివ్వెల మాధురి. మొదటి వారం ఆమెని ఎవరూ నామినేట్ చేయలేదు. ఇక రెండో వారం తనే తనూజతో డైరెక్ట్ నామినేషన్ చేయించుకొని, బిగ్‌బాస్ హౌస్ నుంచి ఎలిమినేట్ అయి బయటికొచ్చేసింది. శివాజీకి ఇచ్చిన ఇంటర్వ్యూ, మరో యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూ తెగ వైరల్ అయ్యాయి.

# సిరిసిల్లకు రామంటున్న కలెక్టర్‌లు

**కరీంనగర్ :** సిరిసిల్ల కలెక్టర్. ఈ పదం వినగానే టక్కున గుర్తుకొచ్చేది కాంట్రవర్సీ ఐఏఎస్ సందీప్ కుమార్ ఝా. ఆయన ఉన్నన్ని రోజుల్లో ఏదో ఒక రచ్చతో నిత్యం వార్తల్లో నిలిచారు. కట్ చేస్తే ఆయన ట్రాన్స్‌ఫర్ అయిపోయారు. ఆ తర్వాత సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా వెళ్లాలంటేనే ఐఏఎస్ అధికారులు వెనకడుగువేస్తున్నారట. ఇక్కడ విపరీతమైన రాజకీయ ఒత్తిళ్లు, కోర్టు నోటీసులు అంటూ చిక్కులు ఫేస్ చేయాల్సి వస్తుందని జంకుతున్నారట.ప్రాధాన్యం లేని పోస్ట్ అయినా ఫర్వాలేదు కానీ.. సిరిసిల్ల కలెక్టర్‌గా మాత్రం పనిచేయలేమని గుసగుసలు పెట్టుకుంటున్నారట ఐఏఎస్ అధికారులు. జిల్లా కేంద్రంగా ఉన్న సిరిసిల్ల నియోజకవర్గానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎమ్మెల్యేగా ఉన్నారు. సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్‌గా కేకే మహేందర్‌రెడ్డి ఉండగా..పక్కనే ఉన్న వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్‌గా కొనసాగుతున్నారు. దీంతో రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో అటు కేకే మహేందర్‌రెడ్డి, ఇటు ఆది శ్రీనివాస్ తమ మాట నెగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నారట. ఈ క్రమంలో గత కలెక్టర్ ఆ ఇద్దరి నేతల మధ్య నలిగిపోయారన్న టాక్ ఉంది.సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన సందీప్ కుమార్ ఝా..కాంట్రవర్సీ ఆఫీసర్‌గా వార్తల్లో ఎక్కడానికి లోకల్ పాలిటిక్సే కారణమట. ముందుగా కేకే మహేందర్‌రెడ్డి చెప్పినట్లుగా పనిచేసి సందీప్‌కుమార్ ఝా బీఆర్ఎస్‌కు టార్గెట్ అయ్యారట. లాస్ట్‌కు కేటీఆర్ ఫోటోతో పెట్టుకున్న టీ స్టాల్‌ను తీయించి విమర్శల పాలయ్యారు సందీప్‌కుమార్ ఝా. దీంతో ఓ దశలో కేటీఆర్..ఆయన కలెక్టర్ కాదు, కాంగ్రెస్ కార్యకర్త అని..కాంగ్రెస్ కండువా వేసుకుని కుర్చీలో కూర్చోండని విమర్శించారు.ఆ తర్వాత అధికార పార్టీ విప్ ఆది శ్రీనివాస్‌కు ప్రోటోకాల్ పాటించకుండా..చివరకు కేకే మహేందర్, ఆది శ్రీనివాస్ ఎవరి మాట లెక్క చేయకుండా పనిచేసుకుంటూ వెళ్లిపోయారట. దీంతో ఆయనను సిరిసిల్ల నుంచి ట్రాన్స్‌ఫర్ చేశారన్న ప్రచారం ఉంది. అందుకే ఇప్పుడు సిరిసిల్ల కలెక్టర్‌గా ఎవరు వెళ్లాలన్నా..ఇద్దరు అధికార పార్టీ నేతలు..ప్రధాన ప్రతిపక్ష పార్టీ కీలక నేత మధ్య నలిగిపోవాల్సి వస్తుందని టెన్షన్ పడుతున్నారట. పైగా కోర్టు నోటీసులు..భూ




పరిహారాలు అంటూ తలనొప్పులు ఉంటాయని సిరిసిల్ల కలెక్టర్‌గా పోస్టింగ్ అంటేనే వెనకడుగు వేస్తున్నారట.సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా విధుల్లో చేరిన హరిత నెల రోజుల్లోపే దీర్ఘకాలిక సెలవుల్లో వెళ్లారు. జిల్లా తొలి మహిళా కలెక్టర్‌గా హరిత సెప్టెంబర్ 29న బాధ్యతలు స్వీకరించగా..అక్టోబరు 22న లాంగ్‌లీవ్‌పై వెళ్లారు. జిల్లా అదనపు కలెక్టర్‌గా విధుల్లో చేరిన గరీమా అగర్వాల్ ఇంచార్జ్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే కలెక్టర్‌గా వచ్చి చార్జ్ తీసుకున్న నెల రోజుల వ్యవధిలోనే హరిత లీవ్‌లో వెళ్లడంపై రకరకాల చర్చ జరుగుతోంది. పేరుకు ఛైల్డ్‌కేర్ లీవ్‌పై వెళ్లినా..అసలు విషయం మాత్రం వేరే ఉందని అధికారికవర్గాలు అంటున్నాయి.ఛార్జ్ తీసుకున్న రోజుల వ్యవధిలోనే హైకోర్టు నుంచి పిలుపు రావడంతో బాగా ఆమె ఇబ్బందికరంగా ఫీల్ అయ్యారట. అటు అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు, ఇటు ప్రతిపక్ష బీఆర్ఎస్ నుంచి ప్రెజర్‌తో ఏంచేయాలో తెలియక లీవ్‌లో వెళ్లిపోయారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతే కాకుండా స్పెషల్ సెక్రటరీ క్యాడర్‌లో ఉన్న తనను తిరిగి జిల్లా కలెక్టర్‌గా పంపించడంపై కూడా ఐఏఎస్ హరిత అసంతృప్తిగా ఉండటం కూడా ఓ కారణమంటున్నారు.వాస్తవానికి లీవ్‌లో ఉన్న కలెక్టర్ హరిత ఈ నెల 24న రీజాయిన్ అవ్వాల్సి ఉంది. కానీ మరోసారి సెలవు పొడిగింపు కోసం దరఖాస్తు చేసుకోవడంతో మరో 20 రోజులు ఎక్స్‌టెండ్ అయింది. డిసెంబర్ 12 వరకు ఇంచార్జ్ కలెక్టర్‌గా విధుల్లో ఉంటారు గరిమా అగర్వాల్. పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న క్రమంలో ఐఏఎస్‌ల బదిలీలు జరిగే అవకాశాలు లేకపోవడంతో సిరిసిల్ల కలెక్టర్ సెలవుల తర్వాత విధుల్లోకి వస్తారా.? లేక మరోసారి లీవ్ పొడిగింపు కోరతారా అనేది ఉత్కంఠ రేపుతోంది. ఒకవేళ హరిత సిరిసిల్ల కలెక్టర్‌గా కొనసాగడానికి ఆసక్తి చూపకపోతే..ప్రస్తుతం సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ కలెక్టర్‌గా ఉన్న గరిమా అగర్వాల్‌కే పూర్తిస్థాయి బాధ్యతలు ఇస్తారనే ప్రచారం జరుగుతోంది.

## తెలంగాణలో నేడు మలిదశ పంచాయతీ పోరు..

-మొదటిపేజీ తరువాయి

లక్ష్యంగా చేసుకొని విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. ఇంటింటికి తిరిగి నగదు, మద్యం, మాంసాహారం ఇస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. డబ్బు అయితే ఫోన్ పే లాంటి మాధ్యమాల ద్వారా నగదు పంపిణీ చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు కుల సంఘాల వారీగా తాయిలాలు, హామీలు ఇస్తు మచ్చిక చేసుకుంటూ అభ్యర్థులు రాత్రి పగలు తేడా లేకుండా శ్రమిస్తున్నట్లుగా సమాచారం. ముఖ్యంగా శంషాబాద్, షాద్ నగర్, కేశంపేట ప్రాంతాల్లో ఓటుకు 5 వేల నుంచి 10 వేల వరకు పంచినట్లు సమాచారం. పోలింగ్ రోజు మద్యం దుకాణాలు బంద్ ఉంటాయి. ఇక రెండో విడత ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో 144 సెక్షన్ అమలు ఉంటుందని ఆయా జిల్లాల కలెక్టర్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఇప్పటికే పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే..తొలిదశ పోరు కొన్ని చెదురుమదురు సంఘటలను మినహా ప్రశాంతంగా జరిగినట్లు అధికారులు తెలిపారు.

## 2, 3 విడతల్లో ఏం చేద్దాం?

-మొదటిపేజీ తరువాయి

దోహదపడిన కారణాలు రెండో విడతలో కూడా నాయకులతో చర్చించి ఫలితాలు ఖాతాలో వేసుకోవడానికి సూచనలిస్తున్నారు. మద్దతుదారులు ఎక్కడెక్కడ బలహీనంగా ఉన్నారో వివరాలు సేకరిస్తున్నారు. ఇదే సమయంలో గెలిచిన సీట్ల ఆధారంగా ద్వితీయ స్థానంలో బీఆర్?ఎస్? కూడా ప్రత్యేకమైన ద ృష్టి సారిస్తుంది. ఎన్నికలకు ఈ గెలుపు బలం : మున్ముందు జరిగే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ , కార్పొరేషన్ ఎన్నికలకు ఈ సర్పంచ్ ఎన్నికల్లో గెలుపు కొండంత బలాన్నిస్తుందనే ధీమాతో సీట్ల కోసం పట్టును పెంచుతున్నారు. గతంతో పోలిస్తే బీజేపీ మెరుగైన ఫలితాలు సాధించింది. దీంతో ఆ పార్టీలో కొత్త ఉత్సాహం నిండింది. ఇదే తరహాలో రెండు, మూడు విడతల్లో కూడా వీలైనన్నీ సీట్లను దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. బలమైన స్థానాలపైనే మద్దతు : ఏఏ గ్రామాల్లో పార్టీ మద్దతుదారులు బలంగా ఉన్నారో గుర్తిస్తూ, ఆ పార్టీల నాయకులు ఎక్కువగా ద ృష్టి పెడుతున్నారు. అక్కడి అభ్యర్థుల బలాలు, బలహీనతలు గుర్తిస్తూ అవసరమైన సలహాలు, సూచనలిస్తున్నారు. గ్రామంలో పార్టీల మద్దతుదారులు ఎంత బలంగా ఉన్నారో గుర్తిస్తున్నారు. బలంగా, బలహీనతగా ఉన్న వారిని గుర్తిస్తూ అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ప్రత్యర్థితో పోలిస్తే ప్రచారంలో ఎక్కడా తగ్గొద్దనే విషయాన్ని తెలుపుతున్నారు. ముందు రోజు పోల్ మేనేజ్?మెంట్? విషయమై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆదేశాలు ఇస్తున్నారు.

**ఓటర్లను ఆకర్షించడానికి ఆలోచనలు**

గెలుస్తామనుకున్న చోట ఓటర్లను తమ వైపుకు తిప్పుకోవడానికి ఎలాంటి ఆలోచనలు చేస్తే బాగుంటుందనే విషయాలను మూడు పార్టీల నేతలు నాయకులతో చర్చిస్తున్నారు. వారిని గెలిపించడానికి ప్రయోజనాలు ఆకట్టుకునే విధంగా వివరించాలని సూచిస్తున్నారు. బీజేపీ, బీఆర్?ఎస్?, కాంగ్రెస్? ముఖ్య నేతలు ఈ నెల 14,17 తేదీల్లో జరగనున్న రెండు, మూడు విడత ఎన్నికల్లో మెరుగైన విజయాలు సాధించడానికి అవసరమైన వ్యూహాలను పన్నుతున్నారు.

**తొలి విడత ఎన్నికల్లో ఫలితాలు ఇలా**

గురువారం జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడత ఫలితాల్లో సగానికి పైగా స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. మొత్తం పోలింగ్ 84.28 శాతంగా నమోదయ్యింది. అందులో కాంగ్రెస్ మద్దతుదారులు 2,335 స్థానాల్లో గెలుపును ఖాతాలో వేసుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులు 1,168 స్థానాల్లో గెలిచారు. 538 చోట్ల స్వతంత్రులు, ఇతరులు గెలుపొందారు. బీజేపీ అభ్యర్థులు 189 స్థానాల్లో జెండా ఎగురవేశారు.

## పిల్లల పాలిట పాయిజన్ 2047గా మారిన రేవంత్ రెడ్డి



-మొదటిపేజీ తరువాయి

పట్టెడన్నం పెట్టలేక పోతున్నావని మండిపడ్డారు. విద్యాశాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ అట్టర్ ఫ్లాప్ అయ్యాడని దుయ్యబట్టారు. ఫుడ్ పాయిజన్ బారిన పడి హైదరాబాద్ కింగ్ కోఠి దవాఖానలో చికిత్స పొందుతున్న బాగ్ లింగంపల్లి మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్ కలిసి హరీశ్ రావు పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ‘?రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని హాస్పిటల్ పాలవుతున్నారు. మొన్న షామీర్‌పేట బీసీ గురుకుల పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఏకంగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లే పరిస్థితి వచ్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విద్యార్థులే ఫిర్యాదు చేశారు. నిన్న మాదాపూర్‌లోని చందునాయక్ తండాలో మధ్యాహ్న భోజనం వికటించి 43 మంది పిల్లలు దవాఖానలో చేరారు. ఇప్పుడు ముషీరాబాద్ నియోజకవర్గంలో బాగ్ లింగంపల్లి మైనార్టీ గురుకులంలో కలుషిత ఆహారం తిని 90 మంది ఆసుపత్రి పాలయ్యారు. రేవంత్ రెడ్డి విజన్ 2047 అని డబ్బా కొట్టుకుంటున్నాడు. ఇది విజన్ 2047 కాదు.. విద్యార్థుల పాలిట పాయిజన్ 2047గా మారింది. రేవంత్ రెడ్డి పిల్లల పాలిట పాయిజన్ 2047గా మారిండు. నీకు నిజాయితీ ఉంటే గురుకులాల్లోని పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టు. ఆసుపత్రిలో చేరిన విద్యార్థులు తిరిగి మళ్లీ హాస్టల్‌కి వెళ్ళము అని భయపడి చెబుతున్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. కేసీఆర్ హయాంలో సన్నబియ్యంతో మంచి నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందేది. ఇప్పుడు దొడ్డు బియ్యం పెడుతున్నారు, అన్నం ఉడకడం లేదు, సరైన భోజనం పెట్టట్లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టీవీ యాడ్లు, పేపర్ యాడ్ల కోసం మాత్రమే తెలంగాణ రైసింగ్. వాస్తవంలో గురుకుల, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు హాస్పిటల్స్‌లో ఫాలింగ్. దేంట్లో రైసింగ్? అవినీతిలో రైసింగ్. అరాచకంలో రైసింగ్. అహంకారంలో లేక కబ్జాలో రైసింగ్. రూ.20 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెడుతున్నా అంటున్నావు. అప్పటివరకు పిల్లలు బతికుండేది ఎట్లా?. ముఖ్యమంత్రికి కనీసం చీమ కుట్టినట్టయినా లేదు. ఏనాడు కూడా ఆసుపత్రి పాలైన విద్యార్థులను పరామర్శించలేదు. ఫుట్‌బాల్ ఆడడంలో ముఖ్యమంత్రి బిజీగా ఉంటాడు. మెస్సీతో ఫుట్‌బాల్ ఆడటానికి మేస్త్రి కోట్లు ఖర్చు చేస్తున్నాడు. 5 కోట్లతో స్టేడియం కట్టించుకున్నాడు. 100 కోట్లు ఖర్చుపెట్టి ఫుట్‌బాల్ ఆడడం ఎందుకు రేవంత్ రెడ్డి?. ఆ డబ్బుతో ఒక పూట కడుపునిండా అన్నం విద్యార్థులకు పెట్టలేవా?. నీ కబ్జాలకు, నీ సోకులకు, నీ కమిషన్లకు టైం సరిపోవడం లేదు.. ఇంక నువ్వు విద్యార్థులను ఎలా పట్టించుకుంటావు. 61 సార్లు ఢిల్లీకి పోవడానికి టైం ఉంది కానీ ఆసుపత్రి పాలయిన విద్యార్థులను పరామర్శించడానికి టైం లేదా. ఆరు గ్యారెంటీలకు నాది జిమ్మేదారి అన్న రాహుల్ గాంధీ ఎటు పోయిండు?. ఈరోజు రాష్ట్రంలో దాదాపు 300 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే రాహుల్ గాంధీ రాడు. 160 మంది ఆటో డ్రైవర్లు చనిపోతే రాడు. 116 మంది విద్యార్థులు చనిపోతే రాడు. 42 శాతం రిజర్వేషన్ కోసం బీసీలు పోరాటం చేస్తున్నా రాడు. రాష్ట్రంలో ఎన్ని సమస్యలు ఉన్నా ముఖం చాటేసి, ఈరోజు ఫుట్‌బాల్ మ్యాచ్ చూడటానికి వస్తున్నాడు. రాహుల్ గాంధీ ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు వచ్చి రేవంత్ రెడ్డి ఆడే ఫుట్‌బాల్ మ్యాచ్ చూసి పరవశిస్తాడంట. కలుషిత ఆహారంతో కడుపునొప్పి భరించలేక ఏడుస్తున్న విద్యార్థుల కన్నీళ్లు చూడు రాహుల్ గాంధీ. గురుకుల పాఠశాలలో పురుగుల అన్నం తిని ఆగమైతుంటే, నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడిగే తెలివి, బాధ్యత లేదా?. ?విద్యాశాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అట్టర్ ఫ్లాఫ్ అయ్యాడు. త్రీ ట్రిలియన్ ఎకానమీ, ఫ్యూచర్ సిటీ అని గొప్పులు చెప్పడం కాదు.. ముందు హాస్టల్ పిల్లలకు పురుగులు లేని అన్నం పెట్టండి’ అని హరీశ్ రావు అన్నారు.

# గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎలా?



జీవితం సజావుగా సాగాలంటే గుండె ఆరోగ్యంగా ఉండటం ముఖ్యం. గుండె ఆరోగ్యంగా ఉండటం అనేది దీర్ఘాయుష్షుకు, ఆరోగ్యవంతమైన జీవితానికి అత్యంత కీలకం. ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా గుండె జబ్బులు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నాయి. జీవితం సజావుగా సాగాలంటే గుండె ఆరోగ్యంగా ఉండటం ముఖ్యం. గుండె ఆరోగ్యంగా ఉండటం అనేది దీర్ఘాయుష్షుకు, ఆరోగ్యవంతమైన జీవితానికి అత్యంత కీలకం. ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా గుండె జబ్బులు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నాయి. మనం రోజూ తీసుకునే కొన్ని ఆహారాలు తెలియకుండానే గుండె ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయి. పకోడీలు, సమోసాలు, చిప్స్ వంటి డీప్-ఫ్రైడ్ స్నాక్స్‌లో కొవ్వు, కేలరీలు చాలా ఎక్కువగా ఉంటాయి. వీటిని తరచుగా తీసుకోవడం వల్ల రక్తంలో కొలెస్ట్రాల్, ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ ఎల్‌డిఎల్ స్థాయి పెరుగుతుంది. దీనివల్ల ధమనులలో అడ్డుపడటం జరిగి, గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. కోల్డ్ డ్రింక్స్, ప్యాక్ చేసిన పండ్ల రసాలు మరియు శక్తినిచ్చే పానీయాలలో చక్కెర, ఫ్రక్టోజ్ అధికంగా ఉంటాయి. ఇవి బరువు పెరగడానికి, డయాబెటిస్‌కు, గుండె కండరాలు బలహీనపడటానికి కారణమవుతాయి. అధిక చక్కెర ఇన్ఫ్లమేషన్‌ను పెంచుతుంది, ఇది గుండె జబ్బులకు దారితీస్తుంది.
సాసేజ్‌లు, బేకన్, సలామీ, ప్రాసెస్ చేసిన పౌల్ట్రీ ఉత్పత్తుల్లో సోడియం, నైట్రేట్స్, సంతృప్త కొవ్వు చాలా ఎక్కువగా ఉంటాయి. అధిక సోడియం రక్తపోటును పెంచుతుంది, ఇది గుండెపై అదనపు భారం మోపుతుంది. మైదా పిండితో చేసిన బ్రెడ్, బిస్కెట్లు, పాస్తా వంటి ఆహారాలు శరీరంలో చక్కెరలాగే త్వరగా జీర్ణమైపోతాయి. ఇవి ఇన్సులిన్ స్థాయిలను పెంచి, ట్రైగ్లిజరైడ్స్ స్థాయిలు పెరగడానికి కారణమవుతాయి. ప్యాక్ చేసిన సూప్‌లు, కొన్ని రకాల చీజ్ మరియు రెడీమేడ్ భోజనాలలో సోడియం అధికంగా ఉంటుంది. రక్తంలో ఎక్కువ సోడియం ఉండటం వల్ల శరీరం నీటిని నిలుపుకుంటుంది, దీనివల్ల రక్తపోటు పెరుగుతుంది. అధిక రక్తపోటు గుండె జబ్బులకు ప్రధాన కారణం. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు మరియు ఆరోగ్యకరమైన నూనెలతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవడం చాలా అవసరం. ఈ ఐదు రకాల ఆహారాలకు దూరంగా ఉండటం ద్వారా మీ గుండెను సురక్షితంగా ఉంచుకోవచ్చు.

## అర్ధరాత్రి ఆకలి అవుతుందా?



రాత్రి, ఉదయం అధిక ఆకలి సాధారణం కాదు. ఇది రక్తంలో చక్కెర హెచ్చుతగ్గులు, నిద్రలేమి, సరైన ఆహారం లేకపోవడం లేదా హార్మోన్ల మార్పుల వంటి ఆరోగ్య సమస్యలు లేదా జీవనశైలి లోపాలను సూచిస్తుంది. ఆలస్యంగా తినడం, ప్రోటీన్-ఫైబర్ తక్కువగా తీసుకోవడం ప్రధాన కారణాలు. జీవనశైలి మార్పులు, సమతుల్య ఆహారం ద్వారా ఈ సమస్యను నియంత్రించవచ్చు. ఉదయం నిద్ర లేచినప్పుడు భరించలేని ఆకలిగా అనిపించడం లేదా రాత్రి ఆకలి కారణంగా నిద్రపోవడంలో ఇబ్బందిపడటం అనేది సాధారణ విషయం కాదు. ఆరోగ్యవంతమైన శరీరం రాత్రి నిద్రలో ఆకలి లేకుండా ప్రశాంతంగా విశ్రాంతి తీసుకుంటుంది. అయితే రాత్రి, ఉదయం అధిక ఆకలి కొన్ని ఆరోగ్య సమస్యలకు లేదా జీవనశైలి లోపాలకు సంకేతం కావచ్చు. రాత్రిపూట ఆలస్యంగా తినడం, నిద్ర లేకపోవడం, హార్మోన్ల మార్పులు, కొన్ని మందుల వాడకం వంటివి ఈ పరిస్థితికి దారితీయవచ్చు. సరళమైన జీవనశైలి మార్పులు చేయడం ద్వారా ఈ సమస్యను కొంతవరకు నియంత్రించవచ్చు. రాత్రిపూట అధికంగా ఆకలి వేయడానికి ప్రధానంగా మీ ఆహారపు అలవాట్లు, శరీర హార్మోన్లు కారణమవుతాయి. రాత్రిపూట ముఖ్యంగా పడుకునే ముందు మీరు పిండి పదార్థాలు, తీపి పదార్థాలు ఎక్కువగా తింటే మీ రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. దీనిని నియంత్రించడానికి క్లోమం, ఇన్సులిన్ హార్మోన్‌ను విడుదల చేస్తుంది. ఫలితంగా రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా తగ్గిపోతాయి. దీని కారణంగా రాత్రిపూట లేదా ఉదయం లేవగానే మీకు మళ్లీ వెంటనే తీవ్రంగా ఆకలిగా అనిపిస్తుంది. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల శరీరం యొక్క సహజ సిర్కాడియన్ రిథమ్ దెబ్బతింటుంది.

# పచ్చిగా తింటేనే ఎక్కువ ప్రయోజనాలు?



మనం ఆరోగ్యంగా ఉండేందుకు కూరగాయలు ఎంతగానో ఉపయోగపడుతాయి. వాటిలో ఉండే పోషకాలు మన శరీరానికి ఎన్నో ప్రయోజనాలను చేకూరుస్తాయి. కూరగాయలను ఉడికించి తినడం వల్ల వాటిలోని హానికరమైన పదార్థాలు నాశనమైన.. మనకు తినడానికి అనుకూలంగా ఉంటాయి. అలాగే త్వరగా జీర్ణం అవుతాయి. కానీ కొన్ని కూరగాయలను ఉడికించి తినడం కన్నా.. పచ్చిగా తింటేనే వాటి ప్రయోజనాలను ఎక్కువగా పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రెడ్ బెల్ పెప్పర్: ఈ బెల్ పెప్పర్‌ను పోషకాహార పవర్ హౌస్ అని అంటారు. ఇందులో విటమిన్ సి అధికంగా ఉంటుంది. కాన్ని దీన్ని ఉండికించడం, లేదా వండడం ద్వారా దానిలోని విటమిన్ సి శాతం తగ్గుతుంది. కాబట్టి దీన్ని పచ్చిగా తినడం వల్ల దానిలోని విటమిన్ సి మనకు పుష్కలంగా లభిస్తుంది. బ్రోకలీ: బ్రోకలీలో గ్లూకోరాఫనిన్ ఉంటుంది, ఇది దాని శోథ నిరోధక, కీమోప్రొటెక్టివ్ ప్రభావాల కోసం అధ్యయనం చేయబడిన సమ్మేళనం. ఇది సల్ఫోరాఫేన్‌గా మారడానికి మైరోసినేస్ అనే ఎంజైమ్ అవసరం, ఇది పచ్చి బ్రోకలీలో ఉంటుంది. కానీ దీన్ని ఉడికించడం ద్వారా అది తొలగిపోతుంది. కాబట్టి దీన్ని పచ్చిగా తినడమే ఉత్తమం. వెల్లుల్లి: పచ్చి వెల్లుల్లిని గ్రైండ్ చేసినప్పుడు లేదా తరిగినప్పుడు, అందులో ఉండే అల్లినేస్ అనే ఎంజైమ్ దానిని అల్లిసిన్‌గా మారుస్తుంది, ఇది యాంటీమైక్రోబయల్, హృదయనాళ ప్రభావాలతో సంబంధం ఉన్న సమ్మేళనం. కాబట్టి దీన్ని పచ్చిగా తినడం ప్రయోజకరంగా ఉంటుంది. దీన్ని నేరుగా తినడం కొంచె కష్టమైనప్పటికీ.. దానిని తేనెతో తీసుకోవడం ఉత్తమం. అయితే కొన్ని దీన్ని పచ్చిగా తింటే కడుపు సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి దానిని తీసుకునే ముందు నిపుణుడిని సంప్రదించండి. ఉల్లిపాయ: ఉల్లిపాయల్లో క్వెర్సెటిన్, సల్ఫర్ కలిగిన సమ్మేళనాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి యాంటీ ఇన్ఫ్లమేటరీ, హృదయ సంబంధ ప్రయోజనాలను కలిగి ఉంటాయి. కాబట్టి ఉల్లిపాయలను ఎక్కువగా ఉడికించడం వల్ల ఈ సమ్మేళనాలు తొలగిపోవచ్చు. అలాగే వీటిని ఉడికించడం ద్వారా వీటిలో ఉండే కొన్ని ఫ్లేవనాయిడ్లు, సల్ఫర్ సమ్మేళనాలు తగ్గుతాయని అనేక అధ్యయనాలు చూపిస్తున్నాయి. కాబట్టి కొన్ని సార్లు వీటిని పచ్చిగా తినడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. వాటర్‌క్రెస్: వాటర్‌క్రెస్ ఇలాంటి సలాడ్ ఆకుకూరల్లో విటమిన్ సి అధికంగా ఉంటాయి. దాంతో పాటు వాటిలో వేడిని తగ్గించే ఫైటోకెమికల్స్ ఉంటాయి. వాటిని ఎక్కువసేపు ఉడికించడం వల్ల వాటిలో ఉండే విటమిన్ సి, ఫైటోకెమికల్ క్వాంటిటీ తగ్గుతుంది, కాబట్టి వాటిని సలాడ్‌లు, స్మూతీలు లేదా డ్రెస్సింగ్‌గా పచ్చిగా తినడం వల్ల మీరు ఎక్కువ పోషక విలువలను పొందవచ్చు.

## టేస్టీగా ఉన్నాయని ఆ ఫుడ్స్ అతిగా తినేశారంటే..

శరీరంలో ఉన్న భాగాల్లో కిడ్నీ చాలా ముఖ్యం.ఇలాంటి సమయంలో కిడ్నీల ఆరోగ్యం గురించి ఖచ్చితంగా ఆలోచించాలి. లేదంటే తీసుకునే ఆహారం కిడ్నీ సమస్యలు, వ్యాధుల ప్రమాదానికి కారణం అవుతుంది. డయాబెటిస్, బీపీ ఉన్నవారు కిడ్నీ వ్యాధులకు అవకాశం ఎక్కువగా ఉంది. కిడ్నీ శరీరం ఆరోగ్యం కోసం కీలక పాత్ర పోషిస్తాయి. శరీరంలో వ్యర్థాలను, అదనపు ద్రవాన్ని తొలగించడంలో సహాయపడతాయి. రక్తం సరఫరాకి అవసరమయ్యే నీరు, లవణాలు, ఖనిజాలను నిర్వహించడంలో సహాయపడతాయి. అయితే ఈ 5 ఆహారాల అధికంగా తీసుకుంటే కిడ్నీలు దెబ్బతింటాయి. డీ ఫ్రై చేసిన బంగాళదుంపలు: బంగాళదుంపలతో చేసిన ఫ్రెంచ్ ఫ్రైస్, చిప్స్ తినడానికి చాలామంది ఇష్టపడతారు. అయితే వీటిని ఎక్కువగా తీసుకుంటే శరీరానికి హాని కలుగుతుంది. వీటి కారణంగా విలువైన మూత్రపిండాలు ప్రమాదంలో పడుతుంది. గుండె, కిడ్నీ వ్యాధులు రాకుండా ఉండాలంటే డీప్ ఫ్రైడ్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి. బంగాళాదుంపలలో పొటాషియం అధికంగా ఉన్న కారణంగా మూత్రపిండాల వ్యాధి ఉన్నవారు వీటిని తగ్గించాలని వైద్యులు సిఫార్సు చేస్తున్నారు. మయోన్నైస్: సలాడ్ లేదా శాండ్‌విచ్‌లో కోసం మయోన్నైస్ ఉపయోగిస్తారు. ఇది ఎక్కువగా తీసుకుంటే అనే సమస్యలు వస్తాయి. శాకాహార ఫుడ్ పోషకాలను ఇది పాడు చేస్తుంది. ఒక టేబుల్ స్పూన్ మయోనైస్‌లో 103 కేలరీలతో పాటు సంతృప్త కొవ్వు కూడా అధిక మొత్తంలో ఉంటుంది. దీని కారణం బరువు మెరగడమే కాదు కిడ్నీ సమస్యలు కూడా వస్తాయి. అందుకే దీన్ని ఆరోగ్యకరమైన గ్రీక్ పెరుగుతో భర్తీ చేయండి. ప్రాసెస్ చేసిన ఆహారాలు: ప్రాసెస్ చేసిన ఆహారాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ అభివృద్ధి చెందుతుంది. ఈ ఆహారాలలో చక్కెర, సోడియం, కొవ్వు అధికంగా ఉంటాయి. దీని కారణం మూత్రపిండాలు దెబ్బతింటాయి.
ప్రాసెస్ చేసిన మాంసం: ప్రాసెస్ చేసిన మాంసాంలో సోడియం అధికంగా ఉంటుంది. దీన్ని తరుచూ తీసుకుంటే రక్తపోటు ప్రమాదం పెరుగుతుంది. దీన్ని ఆహారంగా తీసుకోవడం వల్ల మూత్రపిండాలపై అదనపు ఒత్తిడిని పడుతుంది. జంతు ప్రోటీన్లను అతిగా తింటే కిడ్నీ వ్యాధి బారిన పడతారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సోడా: సోడాలో చక్కెర స్థాయిలు అధికంగా ఉంటాయి. అస్సలు ఎలాంటి పోషక విలువలు ఇందులో లేవు.ఇందులో ఉన్న అదనపు కేలరీలు కారణంగా బరువు పెరుగుతారు. దీన్ని తరుచూ తీసుకోవడం వల్ల ఎముకల బోలుగా మారతాయి. సోడా వినియోగం మూత్రపిండాల వ్యాధి, జీవక్రియ సిండ్రోమ్, దంత సమస్యలను కారణం అవుతుంది.





# ఆరోగ్యానికి కంచుకోట నక్షత్రహులి

సాధారణంగా శీతాకాలంలో మార్కెట్‌కు అనేక రకాల పండ్లు వస్తుంటాయి. అలాంటి పండ్లలో స్టార్ ఫ్రూట్ ఒకటి. దీనిని ధరేహులి (స్టార్ ఫ్రూట్) , కరంబల పండు, కరాంబోలా, కర్బల, కరిమదల, కామరాద్రాక్షి, నక్షత్ర హులి వంటి పలు రకాల పేర్లతో పిలుస్తారు. ఈ పండు ఆక్సిడేసి కుటుంబానికి చెందినది. సాధారణంగా శీతాకాలంలో మార్కెట్‌కు అనేక రకాల పండ్లు వస్తుంటాయి. అలాంటి పండ్లలో స్టార్ ఫ్రూట్ ఒకటి. దీనిని ధరేహులి (స్టార్ ఫ్రూట్) , కరంబల పండు, కరాంబోలా, కర్బల, కరిమదల, కామరాద్రాక్షి, నక్షత్ర హులి వంటి పలు రకాల పేర్లతో పిలుస్తారు. ఈ పండు ఆక్సిడేసి కుటుంబానికి చెందినది. దీని శాస్త్రీయ నామం అవెర్రోవా కారాంబోలా. స్టార్ ఫ్రూట్ రుచి కూడా అద్భుతంగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి కూడా అంతే ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ స్టార్ ఫ్రూట్‌లో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుందని పోషకాహార నిపుణులు అంటున్నారు. స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ బి6 ఉంటుంది. ఇది శరీర జీవక్రియను పెంచడంలో సహాయపడుతుంది. ఫలితంగా కేలరీలు త్వరగా కరిగిపోతాయి. కొవ్వు తగ్గుతుంది. స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ సి కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. అంతే కాదు ఇది కాలానుగుణ వ్యాధుల నుంచి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి త్వరగా ఉపశమనం కలిగిస్తుంది. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. శీతాకాలంలో చర్మం పగిలిపోకుండా నిరోధిస్తుంది. సుమారు 100 గ్రాముల స్టార్ ఫ్రూట్‌లో దాదాపు 2.8 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్,ఆమ్లత్వం వల్ల కలిగే సమస్యల నుంచి ఉపశమనం అందించడం ద్వారా మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. నాడీ వ్యవస్థ కూడా మెరుగుపడుతుంది. నరాల బలహీనత తగ్గుతుంది. మెడ, భుజం నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. స్టార్‌ఫ్రూట్‌లో విటమిన్ ఎ కూడా పుష్కలంగా ఉంటుంది. రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా, ఇది కళ్ళను కూడా రక్షిస్తుంది. అంతే కాదు ఇది దృష్టిని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. ఈ పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కళ్ళలో కంటిశుక్లం రాకుండా చేస్తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇందులో ఉండే విటమిన్ బి6 మెదడు పనితీరును పెంచుతుంది. మొత్తం శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.

# వయోవృద్ధులకు టాస్కా ఆసరా.

**-అల్ సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో 9వ టాస్క ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.**

**జగిత్యాల :** వయో వృద్ధులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆసరాగా ఉందని,వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేయడం పట్ల సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.శనివారం ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో 9 వ టాస్క ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వయోధికుల హక్కుల పరిరక్షణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 12 మంది నిరుపేదలకు నూతన వస్త్రాలు,దుప్పట్లు,టవల్స్ హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.అలాగే వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన 36 మంది సీనియర్ సిటీజేన్ల ను మెమోంటోలు,శాలువాలతో సన్మానించారు. టాస్క ఆవిర్భావ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లాలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి,మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ లు వృద్ధుల నిరాదరణ కేసుల పరిష్కారంలో రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలిచారన్నారు.వయోవృద్ధులైన తల్లిదండ్రులని నిరాదరిస్తే 3 నెలల జైలు శిక్ష తో పాటు జరిమాన ఆర్డీవో విధిస్తారని,మోసం తో ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసుకుంటే తిరిగి తల్లిదండ్రుల పేరిట కలెక్టర్ కు మార్చే అధికారం ఉందని వయోవృద్ధుల చట్టంలోని అంశాలను వివరించారు.ఈ



కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.హన్మంత్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి జీ.ఆర్.దేశాయ్,జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.ఆశోక్ రావు సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్,,కే.సత్యనారాయణ,ఎమ్.డి.యాకూబ్,నాయిని సంజీవ రావు,,జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,కార్యదర్శి దుబ్బేశం, గొల్లపల్లి అధ్యక్షుడు వీరారెడ్డి,మెట్పల్లి అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి, కథలాపూర్ అధ్యక్షుడు అల్లూరి బాపు రెడ్డి,మహిళా జేఏసీ నాయకురాల్లు జలజ,కరుణ,లక్ష్మి,పద్మ,జిల్లా,డివిజన్,మండలాల సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రెండవ విడత సర్పంచ్ ఎన్నికలకు భద్రత ఏర్పాట్లు పూర్తి

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**ఎన్నికలు నిర్వహణకు 853 మంది పోలీస్ లతో పటిష్ట బందోబస్తు.**

**జగిత్యాల :** జిల్లాలో జరుగుతున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఆయా ప్రాంతాలకు ఎన్నికల సామగ్రి ని పటిష్ట పోలీస్ బందోబస్త్ మధ్య తరలించడం జరిగిందని ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూటు మొబైల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.రెండవ విడతకి సంబంధించి 1276 పోలింగ్ కేంద్రాలలో 134 సర్పంచ్ ,946 వార్డ్ లకు పోలింగ్ జరుగుతుంది అని దీనికి సంబంధించి (853 ) మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు అని అన్నారు. పటిష్ట ఎస్కార్ట్ తో పోలింగ్ సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుంది (57) రూట్స్ లలో సిబ్బంది



అప్రమత్తంగా ఉంటారని, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ , స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ మరియు ఎస్.ఐ లతో పెట్రోలింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఓటరు స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటు ను స్వేచ్ఛగా వినియోగించుకునే ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు . ఓటర్లు ఎవ్వరూ కూడా సెల్ ఫోన్ లు, మందుగుండు సామాగ్రి, ఇంక్ బాటిల్స్, వాటర్ బాటిల్స్,పోలింగ్ బూతు లోనికి తీసుకువెళ్లారాదని, సెల్ఫీలు దిగడం నిషేదం అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కగా అమలు చేస్తామన్నారు. ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) అమలులో ఉందని కావున విజయోత్సవ ర్యాలీలు, సభలు, బైక్ ర్యాలీలు, డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు.ఎంసీసీ అమల్లో ఉన్నందున ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని నియమాలను అతిక్రమించే ఏ చర్యనైనా సహించేది లేదని. ఉల్లంఘనలు జరిగితే వెంటనే చట్టపరమైన కేసులు నమోదు అన్నారు.

# ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**మండలాల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**జగిత్యాల, :** పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది తమ విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.శనివారం రోజున జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ రెండవ విడత పోలింగ్ జరిగే సారంగాపూర్ మండలంలోని డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెండవ విడత పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 14 న జరుగుతున్నాయని, ఎన్నికల సిబ్బంది శిక్షణ కార్యక్రమాల్లో చెప్పిన విధంగా నిబంధనలు పాటిస్తూ తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, ఎక్కడ ఎటువంటి అలసత్వం జరగడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తూ విధులు నిర్వహించకూడదని, ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని, ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ అన్నారు. సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో



తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని తెలిపారు.ఎన్నికల విధిని నిర్వహించే సిబ్బందికి గ్రామ పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శు లు, ఎంపిడిఓ లు అవసరమైన తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, ఎలక్ట్రిసిటీ, వాహనాలు ఇతర అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో గౌతం రెడ్డి, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, జోనల్ ఆఫీసర్ మదన్ మోహన్, ఎమ్మార్వోలు, ఎంపీడీవో లు, ఎం.పి.ఓ.లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లేడీ పర్స్ గుర్తుకు ఓటు వేయాలని వేడుకుంటున్న రాసూరు లక్ష్మి, బుచ్చయ్య

**కోహెడ :** గొట్లమిట్ట గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి రాసూరు లక్ష్మి, బుచ్చయ్య ప్రజల నుంచి విశేష స్పందన: గొట్లమిట్ట గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న రాసూరి లక్ష్మి, బుచ్చయ్య గ్రామ ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని గ్రామస్తులతో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నారు. ప్రచారంలో భాగంగా సర్పంచ్ అభ్యర్థి రాసూరి లక్ష్మి, బుచ్చయ్య మాట్లాడుతూ. మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో గ్రామంలో పలు అభివృద్ధి పనుల చేస్తానని సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇండ్ల నిర్మాణాలు, గ్రామ పరిసర శుభ్రత, తాగునీటి సమస్య, విధి దీపాల ఏర్పాటు ప్రధాన సమస్యలను పరిష్కరించడం నా మొదటి కర్తవ్యంగా భావిస్తున్నాను. గ్రామ అభివృద్ధి కోసం నా ఆత్మసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. అని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో పలువురు పెద్దలు, మహిళలు, యువత ప్రచారంలో పాల్గొని మద్దతు వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను ఎదుర్కొంటున్న గ్రామ ప్రజలు, అభివృద్ధి పట్ల తనకున్న నిజమైన కట్టుబాటు, సేవాభావం వల్ల..రాసూరు లక్ష్మి, బుచ్చయ్య కు, గెలుపు అవకాశాలు ఉన్నాయని అభిప్రాయ పడుతున్నారు. సర్పంచి అభ్యర్థి



రాసూరు లక్ష్మి, బుచ్చయ్య ప్రచార బృందం తెలిపిన వివరాల ప్రకారం, గొట్లమిట్ట గ్రామంలో పలు వాడల్లో ప్రజల తో ప్రచారం చేస్తున్నారు. గ్రామాభివృద్ధి కోసం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రజల ముందు పెడతా అని, సర్పంచ్ అభ్యర్థి అన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరి సహకారం కావాలని కోరారు. గ్రామంలోని మహిళా సంఘాలు, యువజన సంఘాల నుంచి కూడా సర్పంచ్ అభ్యర్థికి సహకారం లభిస్తున్నట్లు ప్రచార బృందం తెలిపింది. గ్రామంలో సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలనపై కేంద్రీకరించిన ప్రచారంతో ముందుకు పోతున్న రాసూరి లక్ష్మీ, బుచ్చయ్య భారీ మెజారిటీతో గెలుపు సాధించగలరని ఆయన అనుచరులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థి లేడీ పర్స్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించగలరని గొట్లమిట్ట గ్రామస్తులను వేడుకుంటున్నారు.

## ఎన్నికల్లో సిత్రాలు..

## డబ్బులు తీసుకొని ఓటు వేయలేదని రచ్చ

**హైదరాబాద్ :** మూడు విడతల పంచాయతీ ఎన్నికల సమరంలో మొదటి విడత పూర్తయింది. గెలిచిన వాళ్లు గెలిచారు. ఓడిన వాళ్లు ఓడారు. అయితే గెలిచిన వాళ్లు డబ్బులు ఖర్చయ్యాయని ఇంటికెళ్లి తలుపులేసుకుని ఏడుస్తున్నారో లేదో కానీ ఎన్నికను సీరియస్ గా తీసుకుని డబ్బులు కూడా పంచి ఓడిపోయిన వారి పరిస్థితి ఘోరంగా ఉంది. తమ గ్రామంలో వారు డబ్బులు తీసుకుని కూడా తమకు ఓట్లేయలేదని తెలిసి వారు పూర్తిగా మథనపడిపోతున్నారు. బహిరంగంగానే ఏడుస్తున్నారు. కొంత మంది తమ డబ్బులు తమకు వెనక్కి ఇచ్చేయాలని తాము పంచిన వారి దగ్గరకుపోయి డిమాండ్ చేస్తున్నారు. పలు చోట్ల పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లకు డబ్బులు పంచి పోటీ చేసిన ఒక సర్పంచి అభ్యర్థులు, ఓడిపోయిన తర్వాత అదే డబ్బులను తిరిగి వసూలు చేసుంటున్న ఘటనలు జరుగుతున్నాయి. నార్కట్ పల్లిలో ఓ గ్రామంలో ఓ పార్టీ మద్దతుదారు పోటీ చేశారు. ఎన్నికల సమయంలో ఓటర్లకు డబ్బులు పంచాడు. కానీ, ఫలితాల్లో ప్రత్యర్థి ఏకంగా 450 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. ఇది చిన్నతేడా కాదు. దాదాపుగా 70 శాతాకానిపైగా జనం ప్రత్యర్థికి ఓట్లేశారు. అంత శాతం మందికి ఈ అభ్యర్థి డబ్బులు పంచాడు. అందుకే గ్రామంలోని ఇంటింటికీ తిరిగి దేవుడి ఫోటో పట్టుకొని విలపించాడు. "మీరు నాకు ఓటు వేస్తే దేవుడి మీద ప్రమాణం చేసి చెప్పండి. లేదంటే, నేను మీకు ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వండి అని ఓటర్లను వేడుకున్నాడు. ఆయన ఏడుపును చూసి చాలా మంది తిరిగి ఇచ్చేశారు. 50 లేదా 60 ఓట్ల తేడాతో ఓడిపోతే మాకు డబ్బులు అడగకపోయేవాళ్లమే. కానీ, 450 ఓట్ల మెజార్టీతో ఓడిపోయినందుకు తిరిగి అడుగుతున్నాము. ఓటర్లు మోసం చేశారని వాళ్ల వాదన. కానీ రాజకీయాల్లో డబ్బులు తీసుకుంటే ఓట్లేస్తారని కాదు. ఇప్పుడు అన్నిపార్టీల వారూ డబ్బులు ఇస్తున్నారు. ఓటర్లు తమకు ఇష్టమైన వారికి వేస్తున్నారు. ఆ సూక్ష్మాన్ని రాజకీయ నేతలు అర్థం చేసుకోలేకపోతున్నారు. ఈ ఎన్నికలు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పంచాయతీ రాజ్‌లో భాగంగా, గ్రామాల్లో ఓటర్ల మధ్య డబ్బు పంపిణీ ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. నేక చోట్ల డబ్బు, మద్యం పంపిణీ ఫిర్యాదులు ఎన్నికల సంఘానికి వస్తున్నాయి. డబ్బులు పంచి గెలవాలనుకున్న రాజకీయ నేతలు ఆ పని చేస్తున్నారు. కానీ ఇప్పుడు అన్ని పార్టీల అభ్యర్థులు అదే పని చేస్తున్నారు. ప్రతి పార్టీ నుంచి ఓటర్ కు డబ్బులు చేరుతున్నాయి. కానీ ఓటర్ కు ఉండేది ఒక్క ఓటే. ఆ ఓటర్ తాను ఎవరికి వేయాలనుకుంటున్నాడో అతనికే ఓటు వేస్తాడు. అప్పుడు డబ్బులు పంచి ఎలాంటి ప్రయోజనం ఉండటం లేదు. అందుకే రాజకీయ నేతలు డబ్బులు మిగుల్చుకోవడానికైనా క్లీన్ పాలిటిక్స్ చేయాల్సిన అవసరం కనిపిస్తోంది.

## ఇడ్లీ, దోశెలతో రాజకీయ చర్చలు

**హైదరాబాద్ :** సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ శుక్రవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)తో చేశారు. ఈ భేటీ రామేశ్వరం కేఫ్ మాధాపూర్ బ్రాంచ్ లో జరిగింది. దక్షిణ భారతీయ వంటకాలకు ప్రసిద్ధి చెందిన ఈ కేఫ్‌లో ఇడ్లీ, దోసెసెలు తిన్నారని సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఈ సన్నిహిత భేటీ రాజకీయ వర్గాల్లో ఆసక్తి కలిగిస్తోంది. అఖిలేష్ యాదవ్ హైదరాబాద్ పర్యటనలో భాగంగా శుక్రవారం కేటీఆర్ నంది నగర్ నివాసంలో బీఆర్ఎస్ నేతలు టి హరీష్ రావు, ఇతరులతో సమావేశమయ్యారు. శనివారం ఉదయం ఓ కార్యక్రమంలో పాల్గొన్న అఖిలేష్ మధ్యాహ్నం లంచ్ కు రామేశ్వరం కేఫ్ కు వెళ్లారు. అక్కడ కేటీఆర్ తో కలిసి లంచ్ చేస్తూ పలు అంశాలపై మాట్లాడుకున్నారు. ఈ భేటీలో దేశ రాజకీయ పరిస్థితులు, తెలంగాణ రాజకీయాలపై చర్చించినట్లు తెలుస్తోంది. కేటీఆర్ టీమ్ నుంచి విడుదల చేసిన వీడియోలో ఇద్దరూ కలిసి టేబుల్ వద్ద కూర్చుని దోసెలు తింటూ కనిపిస్తున్నారు. ఈ భేటీ రెండు ప్రాంతీయ పార్టీల మధ్య సన్నిహిత సంబంధాలను మరోసారి హైలైట్ చేసింది. అఖిలేష్ యాదవ్ హైదరాబాద్‌లో యాదవ సమాజం సమావేశంలో కూడా పాల్గొన్నారు. రామేశ్వరం కేఫ్, బెంగళూరు నుంచి విస్తరించిన ప్రముఖ చైన్, దక్షిణ భారతీయ బ్రేక్‌ఫాస్ట్ ఐటెమ్స్‌కు పేరొందింది. ఈ భోజన భేటీ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. కేటీఆర్ ఉదయం తాజ్ కృష్ణ హోటల్ లో సమాజ్ వాది పార్టీ ఆధ్వర్యంలో విజన్ ఇండియా సమ్మిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమం రాజకీయాలకు అతీతంగా జరిగింది. మొదట సమావేశాన్ని బెంగళూరు లో నిర్వహించిన సమాజ్ వాది పార్టీ.. రెండో సమావేశాన్ని హైదరాబాద్ లో ఏర్పాటు చేసింది. టెక్నాలజీతో పాటు వస్తున్న సవాళ్లు, ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతున్న అంశాలను ఈ సమావేశంలో చర్చించారు. అయితే ఆ తర్వాత లంచ్ మాత్రం తాజ్ కృష్ణాలో చేయకుండా.. రామేశ్వరం కేఫ్ ను ఎంచుకున్నారు. అఖిలేష్ యాదవ్ కు దక్షిణాది వంటకాలంటే ఇష్టం. ఆయన బెంగళూరులోనే ఎక్కువ కాలం చదువుకున్నారు

## ఎన్నికల ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలి

**లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్**



**జగిత్యాల :** రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను జాగ్రత్తగా నిర్వహించాలని లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ తెలిపారు. శనివారం రోజున కొడిమ్యాల మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యటించి ఎన్నికల సామగ్రిని పంపిణిని పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, రిసెప్షన్ సెంటర్ ను పరిశీలించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను తరలించడానికి పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన బస్సులను ప్రారంభించారు.బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని సూచించారు. ఈ పర్యటనలో అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ కన్నం హరిణి, ఎమ్మార్వోలు, ఎంపీడీవో లు, ఎం.పి.ఓ.లు, పోలీస్ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ

**రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల ఇల్లంతకుంట మండల కేంద్రం లోని పల్లె దవాఖానలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ముందుగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపీ రిజిస్టర్, మందులు ఇచ్చే గది,వ్యాక్సిన్లు మందుల స్టోర్ రూంలో పరిశీలించారు ఆసుపత్రి ఆవరణ మొత్తం శుభ్రంగా ఉండాలని ఆదేశించారు వైద్యానికి వచ్చిన పలువురు రోగులతో మాట్లాడి సేవలపై ఆరా తీశారు. డాక్టర్, సిబ్బంది అందుబాటులో ఉంటూ.. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు

## ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**రాజన్న సిరిసిల్ల:** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు,సిబ్బందికి సూచనలు చేశారు.ఎస్ ఈ సీ నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలని సూచించారు.

## బిజినెస్

# కొత్త ఖాతాల ఓపెనింగ్ బంద్
# బ్యాంకుల షాకింగ్ నిర్ణయం




దేశంలో ఇటీవలి కాలంలో మ్యూల్ అకౌంట్ మోసాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. దీంతో ప్రధాన బ్యాంకులు అప్రమత్తమయ్యాయి. పెరుగుతున్న మోసాలను అరికట్టే చర్యలలో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసీఐసీఐ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకులు తమ డిజిటల్ ఆన్‌బోర్డింగ్ ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేయడం లేదా అకౌంట్ ఓపెనింగ్ నిబంధనలను కఠినతరం చేసినట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. మ్యూల్ అకౌంట్ అనేది మోసగాళ్లు ఇతరుల ఖాతాలను ఉపయోగించి అక్రమంగా సంపాదించిన డబ్బును ఒకచోటి నుంచి మరొక చోటికి తరలించే ప్రక్రియ. సైబర్ నేరగాళ్లు అమాయకులను లేదా ఆర్థికంగా అవసరమున్న వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని, వారి పేరు మీద బ్యాంక్ ఖాతాలను తెరిపిస్తారు. ఈ ఖాతాల ద్వారానే మోసాలకు సంబంధించిన డబ్బు లావాదేవీలు జరిపిస్తారు. దీనివల్ల అసలు మోసగాళ్లను గుర్తించడం కష్టమవుతుంది. ఈ మ్యూల్ అకౌంట్ కార్యకలాపాలు ఎక్కువగా వీడియో కేవైసీ, డిజిటల్ అకౌంట్ ఓపెనింగ్ ప్రక్రియల ద్వారానే జరుగుతున్నాయని బ్యాంకులు గుర్తించాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రధాన బ్యాంకులు చర్యలు తీసుకుంటున్నాయి. ఇందులో ప్రధానంగా డిజిటల్ ఆన్‌బోర్డింగ్ ప్రక్రియను తాత్కాలికంహా నిలిపివేశాయి. కొత్తగా పొదుపు ఖాతాలు, ముఖ్యంగా జీరో-బ్యాలెన్స్ లేదా బేసిక్ సేవింగ్స్ ఖాతాలను పూర్తిగా డిజిటల్‌గా తెరవడాన్ని బ్యాంకులు తాత్కాలికంగా ఆపేశాయి. డిజిటల్‌గా దరఖాస్తు చేసుకున్నప్పటికీ, వినియోగదారులు ఖాతాను యాక్టివేట్ చేయడానికి భౌతికంగా బ్రాంచ్‌ను సందర్శించడం లేదా బ్యాంక్ అధికారి తనిఖీని పూర్తి చేయడం తప్పనిసరి చేశాయి. చిన్న మొత్తంలో బ్యాలెన్స్ ఉండే ఖాతాలకు మరింత కఠినమైన ధృవీకరణ, నిఘాను అమలు చేస్తున్నాయి. అయితే ఈ చర్యల కారణంగా కొత్త ఖాతా తెరవడానికి ప్రయత్నిస్తున్న వినియోగదారులకు ఆలస్యం జరుగుతోంది. గతంలో కొన్ని నిమిషాల్లో పూర్తయ్యే ప్రక్రియ ఇప్పుడు పూర్తి కావడానికి 15 రోజుల వరకు సమయం పడుతోందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయినప్పటికీ మ్యూల్ ఖాతాలను అరికట్టేందుకే డిజిటల్ ఆన్ బోర్డింగ్ ప్రక్రియను తాత్కాలికంగా ఆపేస్తున్నట్లు ఆయా బ్యాంకులు చెబుతున్నాయి. భారతీయ రిజర్వ్ బ్యాంక్ కూడా ఈ మ్యూల్ అకౌంట్ల సమస్యను తీవ్రంగా పరిగణించింది. డిజిటల్ లావాదేవీల వృద్ధికి అనుగుణంగా, ఆర్థిక వ్యవస్థను సురక్షితంగా ఉంచాల్సిన అవసరం ఉందని ఆర్‌బీఐ బ్యాంకర్లకు స్పష్టం చేసింది. తప్పుడు ఖాతాలు తెరవడం ద్వారా జరిగే మోసాలను అరికట్టడానికి, బ్యాంకులు రిస్క్ మేనేజ్‌మెంట్ విధానాలను పటిష్టం చేయాలని, ముఖ్యంగా ఆన్‌లైన్ కేవైసీ ప్రక్రియను మరింత సురక్షితం చేయాలని సూచించింది. బ్యాంకులు తీసుకున్న ఈ తాత్కాలిక చర్యలు వినియోగదారులకు కొంత అసౌకర్యాన్ని కలిగించినప్పటికీ, ఇది మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థ భద్రతకు మరియు నేరాల నియంత్రణకు అవసరమైన అడుగుగా ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.

## నవంబర్‌లో 0.71 శాతానికి పెరిగిన రిటైల్ ద్రవ్యోల్బణం



దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం గత నెల స్వల్పంగా పెరిగింది. అక్టోబర్‌లో రికార్డు స్థాయిలో 0.25 శాతం కనిష్టానికి చేరిన వినియోగదారుల ధరల సూచీ ఆధారిత రిటైల్(సీపీఐ) ద్రవ్యోల్బణం నవంబర్‌లో 0.71 శాతానికి చేరింది. కూరగాయలు, ఇంధన ధరలు పెరగడమే ఇందుకు కారణమని శుక్రవారం కేంద్ర గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) డేటాను విడుదల చేసింది. కూరగాయలతో పాటు ప్రొటీన్ అధికంగా ఉండే పదార్థాల ధరలు కూడా ప్రభావితం చేశాయి. అయినప్పటికీ ద్రవ్యోల్బణం భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) లక్ష్యం 4 శాతం కంటే తక్కువగా ఉండటం ఇది వరుసగా 10వ నెల. మొత్తం రిటైల్ ద్రవ్యోల్బణంలో అధిక భాగం కలిగిన ఆహార పదార్థాల ధరలు -3.91 శాతంగా, కూరగాయల ధరలు -22.20 శాతంగా నమోదయ్యాయని గణాంకాలు తెలిపాయి. పప్పుధాన్యాలు, రవాణా, కూరగాయలు, ధాన్యాల ధరలు తగ్గడం వల్ల మొత్తంగా ఆహార, రిటైల్ ద్రవ్యోల్బణం తక్కువగా నమోదయ్యేందుకు ప్రధాన కారణమని ఎన్ఎస్ఓ వెల్లడించింది.

## జనవరి నుంచి కార్ల ధరలను 2 శాతం పెంచిన మెర్సిడెస్ బెంజ్



ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెస్ బెంజ్ కార్ల ధరలు పెంచుతున్నట్టు ప్రకటించింది. యూరోతో పోలిస్తే రూపాయి విలువ బలహీనపడటం వల్ల కార్ల సరఫరాలో ఖర్చులు పెరుగుతున్నాయని, దీన్ని భర్తీ చేసేందుకు 2026, జనవరి నుంచి అన్ని కార్లపై 2 శాతం పెంపు అమలు చేయాలని నిర్ణయించామని కంపెనీ శుక్రవారం ప్రకటనలో తెలిపింది. ఫారెక్స్ ఒత్తిళ్లకు అనుగుణంగానే ధరలను 2 శాతానికి పరిమితం చేస్తున్నట్టు పేర్కొంది. ఈ ఏడాది కరెన్సీ మారకంలో ఎదురుగాలులు ఊహించిన దానికంటే ఎక్కువ కాలం కొనసాగాయి. యూరో స్థిరంగా రూ. 100 మార్కుకు పైనే ఉంది. దీనివల్ల స్థానిక ఉత్పత్తి కోసం దిగుమతి చేసుకున్న విడిభాగాలు మొదలుకొని, పూర్తిగా నిర్మించిన యూనిట్ల వరకు అన్ని కార్యకలాపాలపైనా ప్రభావితం కనిపిస్తోందని మెర్సిడెస్-బెంజ్ ఇండియా ఎండీ,సీఈఓ సంతోష్ అయ్యర్ అన్నారు. పెరిగిన ఖర్చులను స్థానిక విడిభాగాలను కొనుగోలు చేయడం ద్వారా తగ్గించే ప్రయత్నం చేస్తున్నప్పటికీ, కార్యకలాపాల నిర్వహణ కోసం కొంత పెంపు తప్పనిసరి. అంతేకాకుండా ద్రవ్యోల్బణ ఒత్తిడి, ఇన్‌పుట్ ఖర్చులు, కమొడిటీ ధరలు, పెరిగిన లాజిస్టిక్ ఖర్చులు కంపెనీ లాభాలపై ఒత్తిడి కలిగిస్తాయని, అందుకే ధరలను సర్దుబాటు చేస్తున్నట్టు కంపెనీ వివరణ ఇచ్చింది.

## బీమాలో 100% ఎఫ్‌డీఐ..




దేశీయ బీమా రంగం.. పరదేశీ సంస్థల గుప్పిట్లోకి వెళ్తోంది. అవును.. విదేశీ పెట్టుబడులకు మోదీ సర్కారు తలుపులు బార్లా తెరిచింది. భారత్‌లో ఆయా దేశాల కంపెనీలు స్వేచ్ఛగా బీమా వ్యాపారం చేసుకోవడానికి శుక్రవారం కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో భాగంగానే ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) కు అనుమతించాలని నిర్ణయించింది. ప్రస్తుత పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే ఈ మేరకు బిల్లును ప్రవేశపెట్టాలని కేంద్రం చూస్తున్నది. అయితే ఈ నెల 19తో ఈ సెషన్ ముగియనున్న విషయం తెలిసిందే. దీంతో వచ్చే వారం సభకు బిల్లు పరిచయం కానుందని చెప్తున్నారు. ఇంకా చెప్పాలంటే సోమవారమే తేవచ్చని తెలుస్తున్నది. కాగా, ఈ ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను పార్లమెంట్‌లో ఈ ఏడాది ఫిబ్రవరి 1న ప్రకటించిన బడ్జెట్‌లోనే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్.. దేశీయ బీమా రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐని అనుమతించే ప్రతిపాదనను పేర్కొన్నారు. దానికి అనుగుణంగానే ఇప్పుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ భేటీలో నిర్ణయం వెలువడింది. ఇప్పుడు భారతీయ బీమా రంగంలో 74 శాతం ఎఫ్‌డీఐకే అనుమతి ఉన్నది. అంటే.. దేశంలో ఓ విదేశీ కంపెనీ బీమా వ్యాపారం చేయాలంటే 26 శాతం స్వదేశీ సంస్థ వాటాతోనే సాధ్యం. కానీ కేంద్ర క్యాబినెట్ తీసుకున్న తాజా నిర్ణయం.. పరదేశీ సంస్థలకు భారతీయ కంపెనీలతో జట్టు కట్టాల్సిన అవసరమే లేకుండా చేస్తున్నది. ఆసక్తిగల విదేశీ కంపెనీలు భారతీయ బీమా రంగంలోకి యథేచ్ఛగా వచ్చి పూర్తి స్వయం ప్రతిపత్తితో బిజినెస్ చేసుకోవచ్చన్నమాట. ఫలితంగా భారత్‌కు చెందిన కంపెనీలకు ఇక తీవ్ర పోటీనే ఉంటుందన్న అభిప్రాయాలు ఇండస్ట్రీ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. అయినప్పటికీ లోక్‌సభ వివరాల ప్రకారం బీమా చట్టాల (సవరణ) బిల్లు 2025తో దేశ ప్రజలకు బీమా సదుపాయం మరింత చేరువ అవుతుందని, 2047కల్లా అందరికీ బీమా భరోసా లభిస్తుందని, భారీ పెట్టుబడులతో బీమా రంగం అభివృద్ధిపథంలో దూసుకుపోతుందని, సులభతర వ్యాపార నిర్వహణకు వీలు కలుగుతుందని కేంద్ర ప్రభుత్వం అంటున్నది. పాలసీదారుల ప్రయోజనాల రక్షణకు, వారి ఆర్థిక భద్రతకు, భారతీయ బీమా మార్కెట్‌లో ప్రగతి-మెరుగైన ఉద్యోగావకాశాలకే ఈ చట్టాల సవరణలు, విదేశీ సంస్థలకు అనుమతినిస్తున్నామని చెప్తున్నది.

# మ్యాచ్ ఫిక్సింగ్ కలకలం..
# రియాన్ పరాగ్ టీమ్ మేట్స్‌పై వేటు




సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ-2025లో మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఈ ప్రతిష్టాత్మక టోర్నీలో అస్సాంకు చెందిన నలుగురు ఆటగాళ్లు మ్యాచ్ ఫిక్సింగ్ చేసేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. ఆ నలుగురు ప్లేయర్లను అమిత్ సిన్హా, ఇషాన్ అహ్మద్, అమన్ త్రిపాఠి, అభిషేక్ ఠాకుర్‌లగా అస్సాం క్రికెట్ అసోసియేషన్ గుర్తించింది. దీంతో వారిపై ఏసీఏ సస్పెన్షన్ వేటు వేసింది. నవంబర్ 26 నుంచి డిసెంబర్ 8 వరకు లక్నోలో జరిగిన లీగ్ మ్యాచ్‌లలో ఈ నలుగురు.. సహచర ఆటగాళ్లను ప్రభావితం చేసేందుకు ప్రయత్నించారంట. ఈ విషయాన్ని అస్సాం క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సనాతన్ దాస్ ధ్రువీకరించారు. దర్యాప్తు పూర్తయ్యే వరకు లేదా తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఈ సస్పెన్షన్ కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా ఈ నలుగురిపై గువహతిలోని క్రైమ్ బ్రాంచ్‌లో ఎఫ్ఐఆర్ కూడా నమైంది. ఈ విషయంపై బీసీసీఐ అవినీతి నిరోధక విభాగం ఇప్పటికే ప్రాథమిక విచారణ చేపట్టినట్లు సమాచారం. సస్పెండ్ అయిన వారిలో అభిషేక్ ఠాకూర్.. ఈ ఏడాది రంజీ సీజన్‌లో అస్సాం తరపున రెండు మ్యాచ్‌లు ఆడారు. మిగితా ప్లేయర్లు దేశీయ క్రికెట్‌లో వివిధ స్థాయిల్లో అస్సాంకు ప్రాతినిధ్యం వహించారు. టీమిండియా క్రికెటర్ రియాన్ పరాగ్ సైతం అస్సాంకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే.

## ఫుట్‌బాల్ దిగ్గజాన్ని కలిసేందుకు స్వదేశానికి కోహ్లీ



ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సి భారత పర్యటనలో బిజీబిజీగా గడుపుతున్నాడు. 'గోట్ ఇండియా టూర్'లో భాగంగా తన బ ృందంతో కలిసి విచ్చేసిని సాకర్ మాంత్రికుడిని కలిసేందుకు సినీ, క్రీడా, రాజకీయ ప్రముఖులు పోటీపడుతున్నారు. క్రికెట్ గోట్ విరాట్ కోహ్లీసైతం మెస్సిని ప్రత్యక్షంగా చూసి, ఫొటో దిగేందుకు సిద్దమవుతున్నాడు. తన అభిమాన ఆటగాడిని చూసేందుకు విరాట్ కోహ్లీ శనివారం స్వదేశం వచ్చేశాడు. ముంబై విమానాశ్రంలో విరాట్ భార్య అనుష్క శర్మతో కలిసి మీడియా కంటపడిన ద ృశ్యాలు నెట్టింట వైరలవుతున్నాయి. వన్డేల్లో మాత్రమే ఆడుతున్న కోహ్లీ దక్షిణాఫ్రికాతో సిరీస్ తర్వాత లండన్ వెళ్లిపోయాడు. గోట్ ఇండియా టూర్‌లో భాగంగా లియోనల్ మెస్సి భారత్‌కు రావడంతో కోహ్లీ సైతం అతడిని కలుస్తాడనే వార్తలు వినిపించాయి. డిసెంబర్ 14న ముంబైలో మెస్సి పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న నేపథ్యంలో విరాట్ రాకను ఊహించారంతా. అనుకున్నట్టే శనివారం కింగ్ కోహ్లీ, భార్య అనుష్కతో కలిసి ముంబైలో ప్రత్యక్షమయ్యాడు. మూడు రోజుల పర్యటనలో కోల్‌కతాలో సందడి చేసిన మెస్సితో బాలీవుడ్ స్టార్ షారుక్ ఖాన్, మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ ఫొటోలు దిగి మురిసిపోయారు. కోల్‌కతా తర్వాత హైదరాబాద్‌లో వాలిపోయిన ఫుట్‌బాల్ స్టార్ ఉప్పల్ స్టేడియంలో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడి.. రాత్రి ముంబై విమానం ఎక్కనున్నాడు. ఇటీవలే సఫారీలపై వన్డే సిరీస్‌లో రెండు శతకాలతో రెచ్చిపోయిన విరాట్.. అత్యధిక పరుగులతో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు అందుకున్నాడు. వచ్చే వన్డే ప్రపంచకప్ ఆడాలనుకుంటున్న ఈ మాజీ కెప్టెన్ 50 ఓవర్ల ఫార్మాట్లో జరిగే విజయ్ హజారే ట్రోఫీలో ఆడేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే.

## స్పోర్ట్స్

## ప్రపంచకప్ టికెట్ పోస్టర్‌పై పీసీబీ అసంతృప్తి.. పాక్ కెప్టెన్ ఫొటోకోసం డిమాండ్..!




వచ్చే ఏడాది భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న టీ20 ప్రపంచకప్ టికెట్ల అమ్మకాలు ప్రారంభమయ్యాయి. డిసెంబర్ 11 సాయంత్రం 6:45 నుంచి 'బుక్‌మైషో'లో టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. అయితే.. ఐసీసీ విడుదల చేసిన టికెట్ పోస్టర్‌పై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అసంత ృప్తి వ్యక్తం చేస్తోంది. మెగా టోర్నీ టికెట్ల పోస్టర్ మీద తమ జట్టు కెప్టెన్ సల్మాన్ అఘా ఫొటో లేకపోవడంపై పీసీబీ మండిపడుతోంది. పురుషుల పొట్టి ప్రపంచకప్ టికెట్లను డిసెంబర్ 11న విడుదల చేసింది ఐసీసీ. టికెట్ పోస్టర్‌పై ప్రధాన జట్ల కెప్టెన్ల ఫొటోలను మాత్రమే ముద్రించారు. భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, మిచెల్ మార్ష్ (ఆస్ట్రేలియా), హ్యారీ బ్రూక్(ఇంగ్లండ్), దసున్ శనక(శ్రీలంక), ఎడెన్ మర్క్‌రమ్(దక్షిణాఫ్రికా) ఫొటోలు మాత్రమే ఉన్నాయి. దాంతో.. తమది కూడా పెద్ద జట్టేనని, తమ కెప్టెన్ సల్మాన్ అఘా ఫొటో లేకపోవడం అవమానకరమని పాక్ క్రికెట్ బోర్డు అంటోంది. ఇటీవల ఆసియా కప్ ప్రచారంలోనూ తమ కెప్టెన్ ఫొటోను ఉపయోగించలేదని, ఇప్పుడు టీ20 ప్రపంచకప్‌లోనూ తమ జట్టును ఐసీసీ విస్మరించిందని పీసీబీ వాపోతోంది. 'ఈమధ్యే ముగిసిన ఆసియా కప్‌లోనూ మాకు ఇలాంటి పరిస్థితే ఎదురైంది. అప్పుడు అధికారిక ప్రసార సాధనాల్లో పాక్ కెప్టెన్ ఫొటో లేదు. ఆసియా క్రికెట్ కౌన్సిల్‌ను ఇదేంటి? అని ప్రశ్నించగా.. టోర్నీ ప్రచార వీడియోలో మా సారథి సల్మాన్ అఘా ఫొటోను పెట్టారు. ఇప్పుడు టీ20 ప్రపంచకప్ టికెట్ పోస్టర్ మీద కూడా మా జట్టు కెప్టెన్ ఫొటో లేదు. ఈ విషయాన్ని ఐసీసీతోనే తేల్చుకుంటాం. మా కెప్టెన్ ఫొటో పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం' అని పీసీబీ వర్గాలు తెలిపాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి 7న భారత్, శ్రీలంక వేదికగా ప్రపంచకప్ షురూ కానుంది. పాక్ జట్టు మ్యాచ్‌లన్నీ కొలంబోలో జరుగనున్న విషయం తెలిసిందే.

# హను-మాన్ తర్వాత ప్రశాంత్ వర్మ ప్రాజెక్టులకు బ్రేకులు

## సినిమాలపై ఉత్కంఠ



ఒక్క సినిమాతో దర్శకుడు ప్రశాంత్ వర్మ రేంజ్ పూర్తిగా మారిపోయింది. 'హను-మాన్' ఘన విజయం తర్వాత ప్రశాంత్ వర్మ కోసం నిర్మాతలు క్యూ కడుతున్నారు. హను మాన్ సక్సెస్‌తో ఇప్పటికి రెండు మూడు సినిమాలు సెట్స్‌పైకి వెళ్లాల్సి ఉండగా, ఆయన మాత్రం అనౌన్స్‌మెంట్స్ వరకే పరిమితమవుతున్నట్టు కనిపిస్తోంది. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ (%ూజఖ%) నుంచి 'మహాకాళి', 'జై హనుమాన్', 'అధీర' వంటి భారీ ప్రాజెక్టులను అధికారికంగా ప్రకటించారు.ఇవే కాకుండా నందమూరి బాలక ృష? కుమారుడు నందమూరి మోక్షజ్ఞతో ఒక సినిమా అనౌన్స్‌మెంట్ కూడా జరిగింది. అలాగే బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్‌తో ఓ పాన్ ఇండియా మూవీ ప్రకటించి ఆ తర్వాత అప్‌డేట్ లేకుండానే ఆగిపోయింది. మధ్యలో ప్రభాస్‌తో 'బ్రహ్మారాక్షస్' తెరకెక్కించబోతున్నారన్న ప్రచారం కూడా గట్టిగానే సాగింది. అయితే నిర్మాతతో విభేదాల కారణంగా ప్రశాంత్ వర్మ వివాదంలో చిక్కుకోవడంతో ఆ ప్రాజెక్ట్ నుంచి ప్రభాస్ తప్పుకున్నారని టాక్ వినిపించింది.ఇప్పటికీ 'బ్రహ్మారాక్షస్' సినిమాను పూర్తి చేయాలనే పట్టుదలతో ఉన్న ప్రశాంత్ వర్మ, ఈ కథను ఎన్టీఆర్‌కు వినిపించాడన్న ప్రచారం జరుగుతోంది. అయితే ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'డ్రాగన్'ను రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. ఆ తర్వాత 'దేవర పార్ట్ 2'ను పూర్తి చేయాల్సి ఉంది. 'దేవర 2' ఆగిపోయిందనే వార్తలు వచ్చినా, ఈ సినిమాను పూర్తి చేయాలనే నిర?యంలో తారక్ ఉన్నారని సమాచారం. అంతేకాదు, తమిళ దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్‌తో కూడా ఎన్టీఆర్ ఓ సినిమా చేయబోతున్నట్టు టాక్ ఉంది. వీటికన్నా ముందుగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో 'మురుగ' అనే ప్రాజెక్ట్ కూడా లైన్‌లో ఉంది. ఈ బిజీ షెడ్యూల్ దృష్ట్యా ప్రశాంత్ వర్మతో సినిమా చేయాలంటే ఎన్టీఆర్ కనీసం మూడు నుంచి నాలుగు సంవత్సరాలు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ప్రశాంత్ వర్మ కన్నడ స్టార్ రిషబ్ శెట్టితో 'జై హనుమాన్' సినిమాను సెట్స్‌పైకి తీసుకెళ్లారు. అయితే ఈ మూవీ షూటింగ్ అనుకున్న దానికంటే నెమ్మదిగా సాగుతోందని సమాచారం. అలాగే ముందే ప్రకటించిన 'మహాకాళి', 'అధీర' సినిమాల విషయంలోనూ వివాదాలు కొనసాగుతున్నాయట. దీంతో ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వచ్చే తదుపరి సినిమా ఎప్పుడు థియేటర్లలోకి వస్తుందన్నదానిపై అభిమానుల్లో ఉత్కంఠ కొనసాగుతోంది



## 'అఖండ 2' సునామీ.. తొలిరోజు కలెక్షన్స్ ఎంతంటే!

నటసింహం నందమూరి బాలక ృష? మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన తాజా చిత్రం 'అఖండ 2' బాక్సాఫీస్ వద్ద కొత్త చరిత్ర స ృష్టించింది. వీరి కలయికలో 2021లో విడుదలై సంచలనం స ృష్టించిన 'అఖండ'కు సీక్వెల్‌గా వచ్చిన ఈ ఫ్యాంటసీ యాక్షన్ థ్రిల్లర్, డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. భారీ అంచనాల మధ్య రిలీజైన ఈ చిత్రం తొలిరోజే కలెక్షన్ల రికార్డులను తిరగరాసింది. నిర్మాణ సంస్థ అధికారికంగా వెల్లడించిన వివరాల ప్రకారం, 'అఖండ 2' ప్రీమియర్స్‌తో కలిపి తొలిరోజు ఏకంగా రూ. 59.5 కోట్లు వసూలు చేసినట్లు తెలిపింది. ఇది బాలక ృష? కెరీర్‌లోనే ఒక సినిమా మొదటిరోజు ఈ స్థాయిలో వసూలు చేసిన మొదటి చిత్రం కావడం విశేషం. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఈ చిత్రంలో దర్శకుడు బోయపాటి శ్రీను దేశభక్తి, ధర్మం అనే అంశాలను యాక్షన్, ఫ్యాంటసీ మేళవింపుతో చూపించారు. భారతదేశాన్ని నిర్వీర్యం చేయాలంటే ముందుగా ఇక్కడి ప్రజలకు దేవుడిపై, ధర్మంపై ఉన్న నమ్మకాన్ని చంపేయాలని శత్రుదేశం చైనా క్రూరమైన ఆలోచన చేస్తుంది. అందుకోసం ఒక భయంకరమైన వైరస్‌ను స ృష్టించి, స్వార్థపరుడైన ఒక ఇండియన్ రాజకీయ నాయకుడి (పొలిటీషియన్) సహాయంతో దానిని మహాకుంభమేళా సందర్భంగా గంగానదిలో కలుపుతుంది. దాంతో ఆ వైరస్ దేశమంతా వ్యాపించి, ప్రజలు పిట్టల్లా రాలిపోతుంటారు. ఇదే అదనుగా, సదరు పొలిటీషియన్ చేత 'దేవుడు లేడు, నిజంగా దైవం ఉంటే ఇలాంటి ఉపద్రవం జరిగేదా?' అంటూ చైనా విస్త ృత ప్రచారం చేయిస్తుంది. దీనివల్ల ప్రజలకు దైవంపై నమ్మకం సన్నగిల్లి, ధర్మాన్ని విడిచిపెడతారు. అప్పుడే దేశాన్ని తేలిగ్గా నాశనం చేయవచ్చనేది వారి ప్రధాన వ్యూహం. మరోవైపు, ఈ వైరస్‌కు విరుగుడుగా వ్యాక్సిన్‌ని కనుక్కొంటుంది సైంటిస్ట్ జనని (హర్షాలీ మల్హోత్రా). అయితే, ఆ వ్యాక్సిన్ దేశానికి చేరకుండా చైనా విపరీతమైన విధ్వంసాన్ని స ృష్టిస్తుంది. ఈ క్రమంలో జనని ప్రమాదంలో పడుతుంది, వ్యాక్సిన్ శత్రువుల చేతికి చిక్కుతుంది. హిమాలయాల్లో ప్రాణభయంతో పరుగులు తీస్తున్న జనని ఆర్తనాదం, తపోనిష్టలో ఉన్న అఖండ (బాలక ృష?) చెవిన పడుతుంది. ఆవిధంగా, ధర్మ రక్షణ కోసం మరియు దేశ ప్రజల నమ్మకాన్ని కాపాడటం కోసం అఖండ రంగంలోకి దిగుతాడు. ఆ తర్వాత అఖండ ఆ దుష్టశక్తులపై ఎలా పోరాడాడు? ఆ ఉపద్రవాన్ని ఎలా ఆపాడు? అనేది సినిమాలోని మిగతా కథ. బాలక ృష? పవర్ ఫుల్ పరార్మెన్స్, బోయపాటి శ్రీను టేకింగ్‌తో ఈ సినిమా అభిమానులను ఆకట్టుకుంటోంది.





# మనకు చెప్పేది ఒకటి.. అక్కడ ఉండేది ఒకటి



పాప్ సింగర్ స్మిత ఇప్పటి ప్రేక్షకులకు పెద్దగా తెలియకపోవచ్చు గానీ 2000ల్లో మాత్రం 'మసక మసక చీకటిలో..' అనే ఆల్బమ్ సాంగ్‌తో సెన్సేషన్ స ృష్టించింది. ఆ తర్వాత పలు ఆల్బమ్ గీతాలు చేసింది. కాకపోతే రీసెంట్ టైంలో మాత్రం పెద్దగా బయట కనిపించట్లేదు. తాజాగా 'మసక మసక' అని సాగే కొత్త పాటతో ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమైపోయింది. హైదరాబాద్‌లో ఈ సాంగ్ లాంచ్.. శనివారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడిన స్మిత.. నటిగా ఎందుకు సినిమాలు చేయడం మానేశానో మరోసారి చెప్పుకొచ్చింది. ఓ ప్రశ్నకు బదులిస్తూ.. 'గాయనిగా నా కెరీర్ పీక్‌లో ఉన్నప్పుడు వెంకటేశ్ 'మల్లీశ్వరి'లో ఓ పాత్రలో నటించాను. అది మిస్ ఫైర్ అయింది. మనకు చెప్పేది ఒకటి అక్కడ ఉండేది ఒకటి. ఎందుకులే అని అప్పటినుంచి సినిమాలు చేయడం మానేశాను' అని స్మిత చెప్పుకొచ్చింది. స్మిత సింగర్‌గా పేరు తెచ్చుకున్నప్పటికీ నటి, యాంకర్, బిజినెస్‌ఉమన్ గానూ పేరు తెచ్చుకుంది. ఈమెకు ఓ కూతురు కూడా ఉంది. ప్రస్తుతానికైతే మళ్లీ సింగర్‌గా రీఎంట్రీ ఇచ్చే బిజిలో ఉంది. ఈ సాంగ్ ఏ మేరకు జనాల్లోకి వెళ్తుందో చూడాలి?

# గన్‌మెన్స్ మధ్య సూపర్ స్టైలిష్‌గా వెంకటేశ్..

## స్టన్నింగ్‌గా మన శంకర వరప్రసాద్ గారు లుక్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం మన శంకర వర ప్రసాద్ గారు అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్నాడు. 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ మూవీలో లేడీ సూపర్ స్టార్ నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. వెంకటేశ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. చిరంజీవి, వెంకీ కాంబోలో ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఉండబోతుందని ఇప్పటికే వార్తలు వచ్చాయి. ఈ ఇద్దరి కాంబోలో వచ్చే సాంగ్ కూడా సినిమాకే హైలెట్‌గా నిలుస్తుందట. కాగా వెంకీ మామ రోల్ ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేశాడు అనిల్ రావిపూడి. వెంకీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ స్పెషల్ పోస్టర్ విడుదల చేశారు. స్టైలిష్ అవుట్ ఫిట్ హెలికాప్టర్‌లో నుంచి ల్యాండింగ్ అయిన వెంకీ గన్‌మెన్స్ పహారాలో రావడం చూడొచ్చు. మేకర్స్ రిలీజ్ డేట్‌పై మరికొన్ని గంటల్లోనే క్లారిటీ ఇవ్వనున్నారట. మొత్తానికి వెంకీ మామ నుంచి అభిమానులు, మూవీ లవర్స్ కోరుకునే ఫన్ ఉండబోతుందని తాజా లుక్ హింట్ ఇచ్చేస్తుంది. కామిక్ టైమింగ్‌లో సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉన్న వెంకీ కోసం అనిల్ రావిపూడి ఎలాంటి సీన్లు రెడీ చేశాడనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. వీటీవీ గణేశ్, కేథరిన్ థ్రెసా, హర్షవర్ధన్, రేవంత్ భీమల (సంక్రాంతికి వస్తున్నాం ఫేం బుల్లిరాజు) కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల-విష? ప్రసాద్ హోం బ్యానర్ గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండగా.. విడుదల తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది.

Printed, Published, Owned by & Editor: MEDE SHANTHI KUMAR, Printed at SPOORTHI PRINTERS, Published From SPOORTHI PUBLICATIONS,
# : 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Telangana - 508001, # : F-7, Cherukuri Mini Towers, Road No.4, Jadges colony, Vanasthalipuram, Hyderabad-500070.
epaper.dharmaganta.com, www.dharmaganta.com, dharmagantasp@gmail.com, +919440994108, +919885826108, +919440828108